శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

కలెక్టరేట్‌లో ఉద్యోగస్తుల గ్రీవేన్సు నిర్వహణ

నెల్లూరు కలెక్టరేట్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త శుక్రవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని తిక్కన ప్రాంగణంలో ఉద్యోగస్తుల గ్రీవేన్సును జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అధ్యక్షతన నిర్వహించారు. ఉద్యాస్తుల నుండి వచ్చిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా రెవిన్యూ అధికారి విజయ కుమార్‌లు ఆర్జీలను స్వీకరించారు. గత సంవత్సరం జూలై25, 2025 సవత్సరం నుండి ప్రతి నెల 3వ శుక్రవారం ఉద్యోగస్తుల గ్రీవేన్సునునిర్వ హించడం జరుగుతున్నది. ఇప్పటి వరకు 4 శుక్రవారాలు ఉద్యోగస్తుల గ్రీవేన్సును నిర్వహించారు. ఇప్పటి వరకు నిర్వహించిన ఉద్యోగస్తుల గ్రీవేన్సునులో 235 పిర్యాదులు అందగా ఆందులో 172 పరిష్కారము కాగా మిగిలినవి వివిధ దశలలో ఉన్నాయని తెలిపారు వచ్చిన పిర్యాదులను సంబంధిత అర్జీ దారునితో వివరంగా చర్చించి ఆయా శాఖల అధికారులకు అందించారు. త్వరితగతిన పిర్యాదులను పరిష్కరించి వివరాలు తెలియ చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలోని యస్.సి, యస్.టిలకు ప్రత్యెక గ్రీవేన్సు

శుక్రవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని తిక్కన ప్రాంగణంలో యస్.సి, యస్.టిలకు ప్రత్యేక గ్రీవేన్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా రెవిన్యూ అధికారి విజయ కుమార్‌లు ప్రజల నుండి ఆర్జీలను స్వీకరించారు. స్వీకరించిన ఆర్జీలను ఆయా శాఖల అధికారులకు అందించి సకాలంలో వాటిని పరిష్కరించాలని, సదరు విషయాలను అర్జీదారులకు తెలియచేయాలన్నారు. ఈ కార్యక్రమములో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే సోమిరెడ్డి

మనుబోలు ఏఫ్రిల్ 17 ప్రభాతవార్త ప్రజల సమస్యలను పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు.మనుబోలులో ప్రజా దర్బార్‌లో పాల్గొన్న ఆయనకు మండల నాయకులు శాలువాతో సత్కరించి ఘన స్వాగం పలికారు.స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలోని సమావేశ మందిరంలో శుక్రవారం ప్రజా దర్బార్ కార్యక్రమంలో సోమిరెడ్డి పాల్గొని అర్జీలను స్వీకరించారు.ఆయన మాట్లాడుతు గత వైసిపి ప్రభుత్వంలో ప్రజల సమస్యలనే పట్టించుకోకుండా అవినీతికి పాలుపడ్డారని అన్నారు.కూటమి ప్రభుత్వంలో రైతుల సమస్యలను ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్నామి అన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో అన్ని మండలాలలోను ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.మనుబోలు హైస్కూల్ అభివృద్ధికి 50 లక్షలు అవసరమౌతున్నాయని అన్నారు. ఆనిదులను తీసుకొని వచ్చి హైస్కూల్‌కి స్లాబ్ వేయుటకు చర్యలు తీసుకుంటామని అన్నారు. సచివాలయ సిబ్బంది గిరిజన పిల్లల్ని బడులకు పంపించే బాధ్యత తీసుకోవాలని అన్నారు. 11 మంది ఉద్యోగస్తులు ఉండగా ఏమి చేయడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటి వరకు నిర్వహించిన ఫిర్యాదులు దినం కార్యక్రమంలో 2680 అర్జీలు వచ్చినట్లు ఆయన వివరించారు. వాటన్నింటిని పరిష్కరించామని అన్నారు. ఈకార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ గాలి రామకృష్ణారెడ్డి, మండలాద్యక్షులు పొన్నూరు రామకృష్ణయ్య, మస్తాన్‌నాయుడు, మధునాయుడు, పచ్చిపాల రామిరెడ్డి, సాని వెంకటరమణయ్య, శివుడు రాజాగౌడ్, రాయపాటి కిరణ్,కలికి రమేష్‌రెడ్డి, రావుల జితేంద్రగౌడ్,ఎస్‌కె అమీర్‌బాషా, కోదండరామిరెడ్డి, వేణు గోపాల్ రెడ్డి, పొన్నూరు అశోక్,బండికట్టు రవీంద్ర, చింతల వెంకటేశ్వర్లు,జనసేన పార్టీనాయకులు, బి. సురేష్ నాయుడు,పెనుబాక మహేష్, ఖాదర్‌వల్లి,కిరణ్‌గౌడ్,బిజెపి మండలాద్యక్షులు వాసిరెడ్డి రమణారెడ్డి, తహసిల్దారు రమాదేవి,ఎంపిడిఒ జలజాక్షి, అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కారమే ప్రథమ కర్తవ్యం

- ఎమ్మెల్యే కాకర్ల సురేష్

వింజమూరు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త ఉదయగిరి నియోజకవర్గంలో నెలకొన్న ప్రజా సమస్యలు పరిష్కారమే తన ప్రథమ కర్తవ్యంగా భావిస్తున్నానని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో ప్రజా దర్బార్‌ను ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ప్రజా దర్బార్ కార్యక్రమానికి కావలి రెవెన్యూ డివిజనల్ అధికారి నియోజకవర్గ పరిధిలోని వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు చేరువ చేయాలని సంకల్పంతో ఈ ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని పారదర్శకత్వంతో నిర్వహిస్తున్నామన్నారు. నియోజకవర్గంలో ప్రతి అధికారి బాధ్యతతో ప్రజల సమస్యలను పారదర్శకంగా పని చేసి వారి మన్ననలను పొందాలన్నారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పని చేస్తే ప్రజా సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజా దర్బార్‌కు వింజమూరు, కలిగిరి, కొండాపురం, జలదంకి మండలాల నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలను వినతుల రూపంలో ఎమ్మెల్యేకి అందజేశారు. పరిష్కరించదగిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కావలి రెవెన్యూ డివిజన్లో అధికారి డి.ఎలేషా, జలదంకి తహసీల్దార్ సీతా మహాలక్ష్మీ, కొండాపురం తహసీల్దార్ సురేష్, కలిగిరి తహసీల్దార్ గిరీష్, వింజమూరు తహసీల్దార్ హమీద్ ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చైతన్య పాఠశాలలో అగ్నిమాపక శాఖ మాక్ డ్రిల్

నెల్లూరు క్రైమ్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త: అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా నాలుగో రోజు శుక్రవారం నెల్లూరు నగరంలోని పార్థసారధి నగర్ శ్రీ చైతన్య ఇంటర్నేషనల్ హైస్కూల్ లో అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో మాక్ డ్రిల్ నిర్వహించారు. స్కూల్ లో హఠాత్తుగా అగ్నిప్రమాదం జరిగితే అక్కడ ఉన్న విద్యార్థులు వారికి, వారు వాళ్ళను ఎలా రక్షించుకోవాలని తెలియజేయడమే మా డ్రిల్ ఉద్దేశమని పేర్కొన్నారు. స్కూల్లో కొంతమంది విద్యార్థులను 5 టీంలుగా ఏర్పాటు చేసినాము అవి, ఫైర్ అలారం టీం, ఫైర్ ఫైటింగ్ టీం, ఫైర్ ఇవాక్యుయేషన్ టీం, సెర్చ్ అండ్ రెస్క్యూ టీం, ఫస్ట్ ఎయిడ్ టీం బృందాలు మాక్ డ్రిల్ లో ఫైర్ ఫైటింగ్, బాధితులని రెస్క్యూ చేయటం కానీ, ఫస్ట్ ఎయిడ్ చేయటం కానీ చేస్తారు. మాక్ డ్రిల్‌లో ముఖ్యంగా పై అంతస్తు నుండి చూపించిన అసెంబ్లీ పాయింట్‌కి విద్యార్థులు సేఫ్‌గా క్రిందికి రావటం, మాక్ డ్రిల్ తర్వాత ఫైర్ సర్వీస్ డెమోనిస్ట్రేషన్ కండక్ట్ చేయటం జరిగింది. ఈ డెమోనిస్ట్రేషన్‌లో ఆయిల్ ఫైర్ జరిగితే ఏమి చేయాలి? అనే దాని మీద చూపించటం జరిగింది. ఫోం ఎక్సపాన్షన్ జనరేటర్ ద్వారా ఫోం బ్లాంకెటింగ్ ఎఫెక్ట్ పద్ధతిలో ఫైర్‌ని ఆర్పటం చేసి చూపించారు. వివిధ రకాల ఫైర్ లలో కొన్ని రకాల బ్రాంచులు అయినా గనమెటల్, రేవాలవింగ్, అక్రన్ నోజిల్, పీకాక్ బ్రాంచ్‌లతో అగ్ని ప్రమాదాలను ఎలా కట్టడి చేయవచ్చో చూపించటం జరిగింది. ఈ మాక్ డ్రిల్‌కి ముఖ్య అతిధిగా అడిషనల్ డైరెక్టర్ సదరన్ రీజియన్ జ్ఞానసుందరం హాజరయ్యారు. డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి, అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ రాజా, నెల్లూరు ఫైర్ స్టేషన్ సిబ్బంది, సెంట్ కార్ప్ సేఫ్టీ ఆఫీసర్ గోవింద రాజులు సిబ్బంది, శ్రీ చైతన్య స్కూల్ ఏజిఎం కొండారెడ్డి, శ్రీహరి, ప్రిన్సిపాల్ రాజేష్, రెడ్ క్రాస్ అంబులెన్సు ఏర్పాటు చేశారు.

ప్రతి ఒక్కరూ స్వీయ గణన చేసుకోవాలి

- ఎమ్మెల్యే కాకర్ల

వింజమూరు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త ఉదయగిరి నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ వివరాలను స్వీయ గణన చేసుకోవాలని, ప్రభుత్వ కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పిలుపునిచ్చారు. గురువారం సాయంత్రం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ స్వయంగా స్వీయ గణన చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వీయ గణన ద్వారా ప్రభుత్వ పథకాలు, వరుల కేటాయింపులో ఖచ్చితమైన గణంగా కీలక పాత్ర పోషిస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. స్వీయ గణన పక్రియను పారదర్శకంగా వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి తహసీల్దార్ రామ్మోహన్, ఏఎస్ఒ వింజమూరు మోహన్, సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త

సోమశిల నీటిమట్టం

అనంతసాగరం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త : మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి గురువారం సాయంత్రానికి 0 క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 58.546 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 0, ఎన్ఎఫ్‌సికి 50, పెన్నా డెల్టా 0 క్యూసెక్కు ల వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 97.792 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

పెంచలకోన శ్రీ పెనుశిల లక్ష్మి నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తాం : మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి

రాపూరు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త : పెంచలకోన శ్రీ పెనుశిల లక్ష్మి నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ తో కలిసి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 27 నుంచి మే 3వ తేదీ వరకు బ్రహ్మోత్సవాల నిర్వహణకు అన్ని శాఖల అధికారులు సిద్ధం కావాలి అని మంత్రి ఆనం కోరారు. శ్రీ పెనుశిల లక్ష్మినరసింహస్వామి బ్రహ్మోత్సవాలను త్వరలోనే రాష్ట్ర పండుగగా ప్రకటించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు ఫెస్టివల్ కమిటీని చెన్ను తిరిపాల్ రెడ్డి అధ్యక్షతన నియమించడం జరిగిందన్నారు. కమిటీ సభ్యులు బాధ్యతగా పనిచేయాలన్నారు. సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తూ స్వామివారిని ప్రశాంతంగా దర్శించుకునేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశాలు జారిచేశారు. తమ ప్రభుత్వం విజయవంతంగా మహిళలకు ఉచిత ప్రయాణం స్త్రీ శక్తి పథకం ప్రవేశ పెట్టడం ద్వారా గత ఏడాది కంటే కూడా ఈ ఏడాది మహిళల సంఖ్య భారీగా పెరిగే అవకాశం ఉన్నందున ఆర్టీసీ అధికారులు అధిక సంఖ్యలో బస్సులను నడపాలని, విద్యుత్, పోలీస్, ఫైర్, మెడికల్, ఆర్ అండ్ బి, మున్సిపల్, పంచాయతీ శాఖల అధికారులు భక్తుల అవసరాల మేరకు ఏర్పాట్లు చేపట్టాలన్నారు. హనుమంతుని సేవ, గరుడ సేవ, కళ్యాణ ఉత్సవం ప్రధాన రోజుల్లో భక్తులకు ఉచితంగా లడ్డూ ప్రసాదం పంపిణీ చేస్తామని, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో బ్రహ్మోత్సవాలను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. నిన్న సుమారు 3 గంటల పాటు దేవాదాయ శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించి, రాష్ట్రంలో ఆలయాల అభివృద్ధిపై కీలకమైన ఆదేశాలిచ్చారు. రాష్ట్రంలోని ప్రతి ఆలయం పట్ల క్రమశిక్షణ, చిత్తశుద్ధి కలిగి ఉత్సవాలను, బ్రహ్మోత్సవాలను భక్తుల విశ్వాసాల మేరకు నిర్వహించాలాన్న సీఎం చంద్రబాబు సూచనల మేరకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. తన నాలుగు దశాబ్దాల రాజకీయ జీవితంలో ఎన్నడూ లేని విధంగా స్వామి వారి బ్రహ్మోత్సవాలను కన్నుల పండుగగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, ఆర్డీఓ అనూష, తిరుపతి ఆర్ జె సి ఆజాద్, ఫెస్టివల్ కమిటీ చైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి, రాపూరు మండల టీడీపీ అధ్యక్షులు చెన్ను అశోక్ రెడ్డి, రాపూరు సొసైటీ అధ్యక్షులు దందోలు వెంకటేశ్వర్లు రెడ్డి, తిరుపతి పార్లమెంట్ వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి ప్రసాద్ నాయుడు, పేస్టివల్ కమిటీ సభ్యులు పీర్ల సోమయ్య, పేమ్మసాని సుగుణమ్మ, ఇతర సభ్యులు, ఆత్మకూరు డిఎన్‌పి వేణుగోపాల్, కోన దేవస్థానం ఇంచార్జి ఈఓ కోవూరు జనార్దన్ రెడ్డి, ప్రధాన అర్చకులు గుండ్లూరు రామయ్య స్వామి, పెంచల పెంచలయ్య స్వామి వివిధ శాఖల అధికారులు, తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు తదితరులు వున్నారు.



ప్రజలందరూ జనగణన కార్యక్రమంలో పెద్దఎత్తున పాల్గొనాలి

- రాష్ట్ర దేవాదాయశాఖామంత్రి "ఆనం"

ఆత్మకూరు, ఏప్రిల్17,ప్రభాతవార్త: దేశప్రగతికి జనగణన అత్యంత అవసరమని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం ఆత్మకూరులో జనగణన కార్యక్రమంలో భాగంగా స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యుమరేషన్) ప్రక్రియలో ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా తన వివరాలను స్వచ్ఛందంగా నమోదు చేసుకున్నారు. మొత్తం 33 ప్రశ్నలతో కూడిన ఈ సెల్ఫ్ ఎన్యుమరేషన్ ప్రక్రియను ఆత్మకూరు తహసిల్దార్ మంత్రికి వివరించగా మంత్రి ఆనం స్వయంగా వెబ్‌సైట్ ద్వారా వివరాలను నమోదు చేశారు. జనగణనలో పాల్గొన్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని జిల్లా కలెక్టర్ తరపున ఆత్మకూరు ఆర్‌డిఒ బి.పావని, తహసిల్దార్ పి.పద్మజాకుమారిలు ప్రత్యేకంగా సత్కరించారు. ఈసందర్భంగా మంత్రి రామానారాయణరెడ్డి మాట్లాడుతూ దేశ అభివృద్ధి , ఆర్థికసంస్కరణలు, పేదల అభ్యున్నతికి జనగణన కీలకమని ఆయన పేర్కొన్నారు. 2011 తర్వాత మళ్ళీ ఎన్‌డిఎ ప్రభుత్వం ప్రధాని నరేంద్రమోడి ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా జనగణన కార్యక్రమాన్ని ప్రారంభించడం శుభపరిణామమన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహా ప్రజా ప్రతినిధులు స్వచ్ఛందంగా పాల్గొంటున్నారని తెలిపారు. దేశంలో ని మారుమూల గ్రామాల్లో నివసిస్తున్న ప్రతి వ్యక్తి కూడా తమ కుటుంబ వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.దేశ జనాభా లెక్కలు సక్రమంగా నమోదు కావడం ద్వారా అభివృద్ధి ప్రణాళికలు , యువతకు ఉపాధి అవకాశాలు, పరిశ్రమల స్థాపనకు దోహదపడుతాయని ఆయన స్పష్టం చేశారు. ప్రపంచ దేశాల్లో మన దేశస్థానాన్ని సుస్థిరం చేయడానికి ఈ జనగణన కీలకపాత్ర పోషిస్తుందని మంత్రి ఆకాంక్షజంచారు. ప్రజలందరూ పెద్ద ఎత్తున జనగణనలో పాల్గొని దేశాభివృద్ధికి ధృఢమైన పునాది వేయాలని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆకాంక్షించారు. ఈనెల 30వ తేదీ వరకు ఎన్యుమరేటర్ ధికారులు ఇంటింటికి వెళ్ళి భౌతికంగా ఇళ్ళ గణణ ప్రక్రియను చేపడతారని తెలిపారు. ఈకార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు పరికరాలు పంపీణి చేసిన సోమిరెడ్డి

మనుబోలు ఏప్రిల్ 17 ప్రభాతవార్త సర్వేపల్లి నియోజకవర్గంలోని అంగన్‌వాడీ కేంద్రాలకు సౌత్ ఇండియా కృష్ణ ఆయిల్ అండ్ ప్యాన్సీస్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా చిన్నారులకు పరికరాలను అందచేసినట్లు సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తెలిపారు.మనుబోలులోని అంగన్ వాడీ కేంద్రాలకు శుక్రవారం ఆయన పరికరాలను అందజేశారు. ఆయన మాట్లాడుతు కంపెనీలు సిఎస్ ఆర్ నిధులతో మనుబోలు , వెంకటాచలం,పొదలకూరులోని అంగన్‌వాడీ కేంద్రాలలో ఎస్సి, ఎస్టి చదువుతున్న 69 సెంటర్‌లలో 1523 మంది పిల్లలు చదువుతున్నారు అన్నారు.వారందరికి అవసరమైన పరికరాలు, కొర్రలు, గ్యాస్ స్టవు, స్లిపింగ్ మ్యాట్లు, సీలింగ్ ప్యాన్లు,టీవిలను అందచేసినట్లు తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాలలో ప్రస్తుతం పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని ఈకార్యక్రమం ద్వారా చిన్నారులకు పోషకాహారం అందజేయడంపై అవగాహన కల్పిస్తారు అన్నారు. అలాగే మొదటి ఆరు సంవత్సరాలు చిన్నారులకు ఆలోచన శక్తి మెదడు అభివృద్ధి చేయడం వంటి కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తున్నారని అన్నారు. ఏఎంసి చైర్మన్ గాలి రామకృష్ణారెడ్డి, టిడిపి మండల అద్యక్షులు పొన్నూరు రామకృష్ణయ్య, టిడిపినాయకులు పచ్చిపాల రామిరెడ్డి,సాని వెంకటరమణయ్య, శివుడు రాజాగౌడ్ ,రాయపాటి కిరణ్‌కుమార్, వెందోటి భాస్కర్‌రెడ్డి, చెన్నూరు సుధీర్‌రెడ్డి, జితేంత్రగౌడ్, చింతల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ కార్యాలయానికి స్థలం ఇచ్చి పాతికేళ్లు

- నేటికీ నిరుపయోగం

కోవూరు, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : కోవూరులోని తాలూకా కార్యాలయ ప్రాంగణంలో అప్పట్లో తహసీల్దార్‌గా పనిచేస్తున్న వి. వెంకటసుబ్బయ్య 1998లో కోవూరు ఎక్సైజ్ కార్యాలయానికి 10 సెంట్లు స్థలాన్ని మంజూరు చేస్తూ దానికి సంబంధించిన దృవీకరణ పత్రాలను కూడా సంబంధిత ఎక్సైజ్ అధికారులకు అందించారు. ప్రస్తుతం ఈ ప్రాంగణంలో అన్ని ప్రభుత్వ శాఖలకు సంబంధించిన భవనాలు ఉన్నాయి. ఒక్క ఎక్సైజ్ కార్యాలయం మాత్రం సంవత్సరాల తరబడి అద్దె భవనంలో ఉంటున్నారే తప్ప నూతనంగా ఈ ప్రాంతంలో భవనం నిర్మించాలనే ఆలోచన సంబంధిత ఎక్సైజ్ ధికారుల్లో నేటికీ కలగకపోవడం గమనార్హం. ఇటీవల కాలంలో కేవలం ఆ ప్రాంతంలో ఈ స్థలం ఎక్సైజ్ శాఖ అని బోర్డు ఏర్పాటు చేశారే తప్ప భవనం నిర్మించాలనే ఆలోచన కలగకపోవడం విశేషం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించిన ప్రభుత్వం ఈ స్థలంలో నూతన భవనాన్ని నిర్మించుకునేలా దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

దశాబ్దాల నిరీక్షణకు తెర

- మహిళా రిజర్వేషన్ల బిల్లు పై హర్షం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి

కోవూరు, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : దశాబ్దాల నిరీక్షణకు తెరదించుతూ పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టిన చారిత్రాత్మక సందర్భాన్ని పురస్కరించుకుని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తోటి మహిళా ఎమ్మెల్యేలతో కలిసి ఢిల్లీ వెళ్ళి కేంద్రంలోని కీలక నేతలను కలిసి అభినందనలు తెలియజేశారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మహిళా బిల్లు ఆమోదం పొందే క్రమంలో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా పోషిస్తున్న పాత్రను అభినందించారు. మహిళా సాధికారతకు బాటలు వేస్తున్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రశంసిస్తూ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కి కృతజ్ఞతలు తెలిపారు. చట్టసభల్లో మహిళలకు 33 రిజర్వేషన్ కల్పించడం అనేది ఒక సాహసోపేతమైన చారిత్రాత్మక నిర్ణయమని కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వ సాహసోపేత నిర్ణయాన్ని ఆమె ప్రశంసించారు. పార్లమెంటు, అసెంబ్లీల వంటి అత్యున్నత చట్టసభల్లో మహిళలకు సముచిత స్థానం దక్కడం వల్ల దేశాభివృద్ధిలో మహిళల భాగస్వామ్యం మరింత పెరుగుతుం దన్నారు. దశాబ్దాల కల నెరవేరుతున్న ఈ శుభసందర్భం మహిళలందరికీ గర్వకారణమని కొనియాడారు. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం భారతదేశ రాజకీయ ప్రస్థానంలో ఒక మైలురాయి గా నిలిచిపోతుందని ఆమె పేర్కొన్నారు. ఈ చట్టం ద్వారా భవిష్యత్తులో మరింత మంది మహిళలు రాజకీయాలలో నిర్ణయాత్మక శక్తిగా ఎదుగుతారని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

ఇంటిపన్నులు సకాలంలో వసూలు చేయాలి

కావలి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : పురపాలక సంఘం పరిధిలోని ఇంటిపన్నులను సకాలంలో వసూలు చేయాలని మున్సిపల్ కమిషనర్ జి.శ్రావన్‌కుమార్ కోరారు. కావలి పురపాలక సంఘ కమిషనర్ చాంబర్‌లో మున్సిపల్ కమిషనర్ శ్రావణ్‌కుమార్ 28వ స్వర్ణవార్డు సచివాలయాల అడ్మిన్, సెక్రటరీలతో శుక్రవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2026 -27 ఆర్థిక సంవత్సరానికి ఇంటిపన్నులకు సంబంధించి ఏకమొత్తంగా చెల్లించిన వారికి 5శాతం రాయితీ, ఇంకనూ బాకీ ఉన్న ఇంటిపన్నుల వడ్డీ నందు 5శాతం రాయితీ ఉన్నందున ఇంటిపన్నులు వసూలుచేయాలని కోరారు. ఈ రాయితీని వినియోగించుకొనుటకు ప్రజలకు అవగాహన కల్పించి పన్నులను వసూలు చేయాల్సిందిగా తెలిపారు. రెవెన్యూ సెక్షన్ అధికారులు పాల్గొన్నారు.

కొండ పోరం బోకు భూమి అక్రమణపై గ్రామస్తుల ఆవేదన

చేజర్ల ఏఫ్రిల్ 17 ప్రభాతవార్త చేజర్ల మండలంలోని తిమ్మాయిపాళెం గ్రామంలో ప్రభుత్వ భూమి ఆక్రమణపై గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ రెవిన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 124లో సుమారు 9 ఏకరాల కొండ పోరంబోకు భూమిని గుర్తు తెలియని వ్యక్తులు గత రెండు రోజులుగా జెసిబితో చదును చేస్తు ఆక్రమించుకుంటున్నారని గ్రామస్తులు తహసిల్దారు మస్తానయ్యకు వినతి పత్రం సమర్పించారు. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా వున్నాయి ఈభూమిని గత కొన్ని సంవత్సరాలుగా గ్రామంలో పశువులు,మేకలు, మేతకోసం ఉపయోగించుకుంటున్నారు. అలాగే ఈభూమిలో చెట్లు ఎక్కువ గా ఉండడంతో అడవి జంతువులు కూడ సంచరిస్తు విశ్రాంతి తీసుంటాయని తెలిపారు.ఇలాంటి ప్రభుత్వ భూమిని కొందరు ఆక్రమించుకోవడం జరుగుతుందడగా రెవిన్యూ అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.గ్రామంలో సుమారు 80 శాతం మంది ప్రజలు వ్యవసాయం పశుపోషణపై ఆదారపడుతున్నందున ఈ భూమి ఆక్రమణ వల్ల వారి జీవనాధారంపై ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ విషయంపై వెంటనే స్పందించి ఆక్రమణలను అడ్డుకోవాలని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు రెవిన్యూ అధికారులను కోరారు.లేదంటే ఈ అంశాన్ని జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరించారు.కాగా ఈవిషయంపై తహసిల్దారు మస్తానయ్యను శుక్రవారం ప్రభాతవార్త వివరణ కోరగా జిల్లా కలెక్టర్ ప్రోసిడింగ్స్ మేరకు ఆస్తలాన్ని ఎక్స్ మిలటరీ వారికి కేటాయించినట్లు తెలిపారు.

జనగణన శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా స్టాటిస్టికల్ అధికారి పరిశీలన

చేజర్ల, ఏప్రిల్ 17, ప్రభాతవార్త : చేజర్ల మండలంలోని ఎంపిడిఓ కార్యాలయం సమావేశ మందిరంలో జనగణన పరిచయం 2027 కు సంబందించి శుక్రవారం ఎన్యూమరేటర్లకు ,సూపర్ వైజర్లకు మొదటి విడత శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా స్టాటిస్టికల్ అధికారి ఎస్వి శ్యాం కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ వి శ్యామ్‌కుమార్ మాట్లాడుదు ప్రతి ఎన్యూమరేటర్లు వారికి కేటాయించిన పరిధిలో ఏ ఒక్క ఇంటిని వదల కుండా పారదర్శకంగా తప్పులులేని సమాచార్ని సేకరించాలని పేర్కున్నారు. సూపర్‌వైజర్లు క్షేత్రస్దాయిలో సిబ్బందికి ఎప్పటికప్పుడు మార్గ నిర్దేశం చేస్తు జనగణన ప్రక్రియ సజావుగా సాగేలా చూడాలని సూచించారు. నిర్దేశించిన గడువులోగా మొదటి విడత పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. సమయపాలన పాటిస్తు వివరాలను నమోదు చేయాలని తెలిపారు. జనగణన అనేది కేవలం అంకెల సేకరణ మాత్రమే కాదని ప్రభుత్వ సంక్షేమ పథకాల రూప కల్పనకు పునాది అని పేర్కున్నారు. ప్రజలు కూడా సూపర్‌వైజర్లకు సహకరించాలని కోరారు.ఈకార్యక్రమంలో తహసిల్దారు మస్తానయ్య, మండల వ్యవసాయాధికారి పిఎస్ హిమబిందు ఏఎస్ఓ భక్త వత్సలు,ఆర్ఐ సతీష్,ఎన్యుమలేటర్లు, సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

అడవి పంది దాడిలో వ్యక్తికి గాయాలు

సీతారామపురం ఏప్రిల్ 17 ప్రభాతవార్త : పొలం పనులు చేస్తుండగా అడవి పంది దాడి చేయడంతో తీవ్ర గాయాలు అయి ఒవ్యక్తి ఆసుపత్రి పాలైన ఘటన శుక్రవారం సీతారామపురం మండలంలోని పబ్బులేటి పల్లిగ్రామంలో చోటు చేసుకుంది. వివరాలలోకి వెళితే పబ్బులేటి పల్లి గ్రామానికి చెందిన బూతపాటి పకీరయ అనే వ్యక్తి రోజుమాదిరి పొలంలో పనులు చేసుకుంటుండగా శుక్రవారం మధ్యాహ్నం అడివి పంది ఒక్కసారిగా దాడి చేయడంతో తీవ్రంగా గాయపడి స్పృహ కోల్పోయాడు. ఇది గమనించిన చుట్టుపక్క రైతులు 108 అంబులెన్స్‌కి సమాచారం ఇవ్వడంతో సీతారామపురంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు.ఆపై మెరుగైన వైద్యం కోసం ఉదయగిరి సామాజిక ఆరోగ్యకేంద్రానికి తరలించారు. మరింత మెరుగైన వైద్య కోసం నెల్లూరు తరలించారు.

జనగణన విధులు పక్కాగా నిర్వహించండి

సీతారామపురం ఏప్రిల్ 17 ప్రభాతవార్త : జనగణన విధులను పక్కాగా నిర్వహించాలని సీతారామపురం తహసిల్దారు షేక్ ఫజిహ పేర్కున్నారు. 2027 జనాభా లెక్కల ప్రక్రియపై బుదవారం నుండి నిర్వహి ంచిన శిక్షణా తరగతులు శుక్రవారంతో ముగిశాయి. అందులో భాగంగా సిబ్బంది నిర్వహించిన పీల్డ్ ట్రైనింగ్‌ని ఆమె తనీఖి చేశారు.గణన ప్రక్రియ సజావుగా సాగితేనా ఆయా వర్గాల ప్రజలకు భవిష్యత్తులో సంక్షే మపథకాల అమలుపై ప్రభుత్వంకార్యచరణ రూపొందించేందుకు ఆస్కారం ఉంటుందని అన్నారు .ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు సుభానీ, చెన్నారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మన బడి జ్ఞాన బాట కార్యక్రమం

ముత్తుకూరు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త : మండలంలోని జిల్లా ప్రజా పరిషత్ ప్లస్ బ్రహ్మదేవం ఉన్నత పాఠశాలలో శుక్రవారం 3వ తరగతి నుండి 12వ తరగతి వరకు విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు అందరూ కలిసి మనబడి జ్ఞాన బాట కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహిం చామని ప్రధానోపాధ్యాయురాలు ఎల్. టాన్యా పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత సంవత్సరం మా పాఠశాల విద్యార్థి డి సంజన 580 మార్కులు సాధించి మండలం ఫస్ట్ నిలిచిందన్నారు. ముగ్గురు విద్యార్థినులు ట్రిబుల్ ఐటీ సీట్లు సాధించారు. అలాగే ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఒక విద్యార్థికి ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్ సాధించడమైనదన్నారు. అలాగే ఈ విద్యా సంవత్సరంలో మా పాఠశాల యందు జూనియర్ ఇంటర్ విద్యార్థులు 100 శాతం రిజల్ట్ సాధించారని అన్నారు. మా పాఠశాల యందు 100 శాతం అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారు. అందువల్ల మా విద్యార్థుల ప్రగతిని దృష్టిలో ఉంచుకొని మీ పిల్లలను బ్రహ్మ దేవి ఉన్నత పాఠశాల లో చేర్పించి మీ పిల్లల భవితకు బంగారు బాట వెయ్యాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్. టాన్యా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిఆర్పి శివబాబు, పేరెంట్స్ కమిటీ ఛైర్మన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

మైక్రో ఫైనాన్స్ సంస్థల వేధింపుల నుంచి యానాదులను కాపాడండి

-ఎస్సి, ఎస్టి స్పెషల్ గ్రీవెన్స్‌లో కలెక్టర్‌కి యానాదుల సంక్షేమ సంఘం వినతి

నెల్లూరు కలెక్టరేట్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త : మైక్రో ఫైనాన్స్ సంస్థలు, ఫిన్ కేర్ బ్యాంకుల వేధింపుల నుంచి యానాదులను కాపాడాలని కోరు తూ శుక్ర వారం నెల్లూరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎస్సి, ఎస్టిల కోసం ప్రత్యేకంగా నిర్వహించిన గ్రీవెన్స్‌లో శుక్ర వారం జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వైఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కెసి పెంచలయ్య యానాది మాట్లాడుతూ జలదంకి మండలం, నెహ్రూనగర్ గిరిజన కాలనీ, అప్పారావు కాలనీ, గట్టుపల్లి చింతల పాలెం, తిమ్మసముద్రం, యానాది కా లనీలో మైక్రో ఫైనాన్స్ సంస్థలు, రెవెన్యూ అధికారులు, రిజిస్ట్రేషన్ అధికారులు, ఏజెంట్లు కుమ్మక్కై యానాదులకు ప్రభుత్వం ఇచ్చిన ఇండ్లకు అక్రమంగా రిజిస్ట్రేషన్లు చేసి ఆరిజిస్ట్రేషన్ ఆధారంగా యానాదులను మోసం చేసి మైక్రో ఫైనాన్స్‌ల ద్వారా లోన్ తీసుకొని అందరూ పంచుకొని యానాదులను మోసం చేయడం జరిగిదని కలెక్టర్‌కి వివరించారు. అలాగే కావలి పొదలకూరు, సైదాపురం, మండలాలకు సంబంధించి న యానాదుల భూసమస్యల మీద కలెక్టర్‌కి ఫిర్యాదు చేసి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా చైర్మన్ రాపూరు కృష్ణయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి మాకాని రవీం ద్రబాబు, మహిళా అధ్యక్షురాలు చెంబేటి ఉష, రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తూరు శ్రీనివాసరావు, జిల్లా కమిటీ సభ్యులు యల్లంపల్లి శీనయ్య, ఆయా కాలనీల యానాదులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ ప్రభుత్వ ఉద్యోగులకు ఇళ్ల స్థలాల కేటాయించండి

- ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మంద బాబ్జీ

నెల్లూరు కలెక్టరేట్, ఏప్రిల్ 17, ప్రభాత వార్త : జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణం, తిక్కన భవన్ నందు జరిగిన ప్రభుత్వ ఉద్యోగుల ప్రత్యేక గ్రీవెన్స్ డేలో ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొని డీఆర్ఓ ఎన్ విజయ కుమార్‌కు వినతి పత్రం సమర్పిం చడం జరిగింది.జిల్లా ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్, అధ్యక్షుడు మంద బాబ్జి మాట్లాడుతూ ప్రభు త్వ నుండి నివాస స్థలములు పొందని ప్రభుత్వ ఉద్యోగులకు నెల్లూరు రూరల్ పరిధిలోని నివాస యోగ్య మైన ఇళ్ల స్థలాల కొరకు ఐదు ఎకరాలను మార్కెట్ విలువతో కేటాయిస్తే, సొంత గృహాలు నిర్మించు కునేందుకు సిద్ధంగా ఉన్నామని విన్నవించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ ఉపాధ్యక్షుడు వాదనాల విజయ్ కుమార్, మహిళా అధ్యక్షురాలు ఆనాల స్వాతి మాట్లాడుతూ దళితుల సొంత ఇంటి కలని నెరవేర్చి, దళిత ప్రభుత్వ ఉద్యోగుల జీవితాలలో వెలుగులు నింపాలని అభ్యర్థించారు. ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రతినిధులు, జాయింట్ సెక్రటరీ మణి ఇందూరుపల్లి, జిల్లా ఉపాధ్యక్షులు రాపూరు రమణయ్య, మల్లెల రవి వందనం, నరేంద్ర, సుమతి శ్రీనివాసులు, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

మద్యపానం దూమపానం వంటి దుర్వసనాలకు దూరంగా ఉండాలి

కావలి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : మద్యపానం, దూమపానం వంటి దుర్వసనాలకు దూరంగా ఉండి సకాలంలో వైద్యుని సంప్రదించడం ద్వారా గుండెను కాపాడుకోవచ్చని నెల్లూరు ఆర్టీసి డిస్పెన్సరీ వైద్యాధికారిణి డాక్టర్ ఎస్.కె.షమ్మా పేర్కొన్నారు. స్థానిక ఆర్టీసి గ్యారేజ్‌లో శుక్రవారం నెల్లూరు ఆర్టీసి డిస్పెన్సరీ బృందం వారిచే గుండె సంబంధ వ్యాదులు, వాటి యొక్క నివారణ, చికిత్స గురించి అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ షమ్మా మాట్లాడుతూ గుండె సంబంధిత వ్యాదులు రాకుండా ఎటువంటి చర్యలు తీసుకోవాలి వచ్చిన తరువాత ఏ విదమైన విదానాలను పాటించాలి అనే అంశాలపై సిబ్బందికి అవగాహన కల్పించి సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కావలి డిపో మేనేజర్ డి.ఆదినారాయణ మాట్లాడుతూ ఆర్టీసి మేనేజింగ్ డైరెక్టర్ ఆదేశాల మేరకు డిపోలో కార్మికులకు ఆరోగ్యంపై అవగాహనాకార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ప్రతి ఉద్యోగి ప్రతి ఆరునెలలకు ఒక్కసారి డిపోలో డిస్పెన్సరీకి వెళ్లి ఉచితంగా ఆరోగ్య పరీక్షలు చేయించుకుని వైద్యసలహాలు పొంది, పాటించాలని అన్నారు. కార్మికులు, విశ్రాంతి సమయంలో ఇతర పనులు పెట్టుకోరాదని, కనీసం 6నుంచి 8గంటల నిద్రకు కేటాయించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో నెల్లూరు ఆర్టీసి డిస్పెన్సరీ వైద్యబృందం అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) ఎం.కల్పన, అసిస్టెంట్ ఇంజనీర్ బి.మల్లికార్జున, ఆర్టీసి సిబ్బంది పాల్గొన్నారు.

యూరియా వాడకం వల్ల కలిగే అనర్ధాలపై అవగాహన

పొదలకూరు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త : మండల పరిధిలోని మొగళ్ళూరు, వావిటపర్తి గ్రామాలలో పొదలకూర్ సహాయ వ్యవసాయ సంచాలకులు కె.శివనాయక్ అధిక యూరియా వాడకం వలన కలిగే అనర్ధాలను తెలిపారు. అదే విదంగా అధిక యూరియా వాడకము వలన కాన్సర్, అధిక రక్త పోటు, గుండె సంబంధిత వ్యాధులు అధికమవు తున్నాయన్నారు. రైతులు సేంద్రియ ఎరువులు వాడకము, పచ్చి రొట్ట పైరుల పెంపకం వైపు రైతులు అధికంగా సాగు చేయాలని ఆయన తెలిపారు. అదే విదంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ దర్తి మాత బచావో కార్యక్రమంలో భాగంగా అధిక రసాయన ఎరువులు వాడకము వలన నేలలు విష పూరితంగా మరి నేల ఆరోగ్యం పాడు అవుతుందన్నారు. వేసవి కాలంలో పంట కోత అనంతరం శిలీదీశీ బహు పంటల సాగు చేయుట వలన నేల ఆరోగ్యము కాపాడుకోవచ్చు అని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోడూరు పెంచాల భాస్కర్ రెడ్డి, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతు పాల్గొన్నారు.

స్వచ్ఛ రథాలు సద్వినియోగం చేసుకోండి

కోట, ఏప్రిల్ 17, ప్రభాతవార్త : రుద్రవరం పంచాయతీకి ప్రత్యేకాధికారిగా నియమితులైన జి.శిరీష పంచాయతీని సందర్శించి గ్రామంలోని నీటి సౌకర్యం, సరఫరా, స్వచ్ఛాంధ్ర కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. గ్రామంలో నిర్వహిస్తున్న పారిశుధ్య కార్యక్రమంపై గ్రామస్తులకు, పిల్లలకు అవగాహన కల్పించారు. మీ ఇంట్లో ఉన్న ప్లాస్టిక్, ఇతర పనికిరాని సామాన్లను తీసుకొని మీకు అవసరమైన సరుకులు ఇచ్చే కార్య క్రమం జరుగుతుందని, దీని కొరకు మన గ్రామానికి స్వచ్ఛ రథం అనే వాహనం వస్తుందని, దానిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలనిసూచించారు. వీరి వెంట పంచాయతీ కార్యదర్శి ఉన్నారు.

ఉపాధీహామిలో అవకతవకలు 10 లక్షలు రికవరీకి పిడి ఆదేశం

కలువాయి ఏప్రిల్ 17 ప్రభాతవార్త : మండలంలో జరిగిన జాతీయ ఉపాధీ హామి పథకంలో 10 లక్షల రూపాయాలు అవకతవకలు జరిగినట్లు ఉపాధీహిమి పిడి గంగాభవానీ పేర్కున్నారు.స్దానిక మండల పరిషత్ కార్యాలయ సమీపంలోశుక్రవారం మండలం లోని 20 పంచాయితీలకు 2024 -25 ఆర్ధిక సంవత్సరానికి సంబందించి 17 వ విడత సామాజిక తనీకి ఉపాధీహామి ప్రజా వేదికను నిర్వహించారు.అనంతరం పిడి గంగా భవానీ మాట్లాడుతు ఉపాధీహామిలో జరిగిన అవకతవకలు సిబ్బంది నిర్లక్ష్యమే కారణమని కార్యాలయంలో కూర్చుని ఎంబుక్‌లు నమోదుచేస్తు కాలయాపన చేశారని పిడి సిబ్బందిపై ఆగ్రహాం వ్యక్తం చేశారు. 1279 వర్కు ఐడిలకు గాను 1201 వర్కు ఐడిలకు 9 కోట్లు కూలీ పనులకు గాను 2 కోట్లా 70 లక్షల పనులు జరిగాయని ఆమె తెలిపారు.కాగా మండలంలో జరిగిన ఉపాధీహామిలో 10 లక్షల రూపా యాలు అవకతవకలు జరిగాయని ,జరిగిన అవకతవకలకు రికవీరికి ఆదేశాలు జారి చేసినట్లు పిడి గంగా భవానీ తెలిపారు. టిఏ,ఇసిలు,క్షేత్రస్దాయిలో పనులలో పర్యవేక్షణ లేకపోవడం కారణమని ఆయన తెలి పారు. ఉపాధీహామి డిఇఒ, విజయలక్ష్మీ, ఎస్ ఆర్‌పి రవి, ఏపిఒ సునీల్,మురళీ, సిబ్బంది పాల్గొన్నారు.

వైకాపాలో రాష్ట్ర పదవులు అందుకున్న సూరపనేని, ముంగర

మనుబోలు ఏప్రిల్ 17 ప్రభాతవార్త : పదవుకు వన్నె తెస్తామని తమపై ఎంతో నమ్మకంతో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి తమకు రాష్ట్ర రైతు కార్యదర్శిగా రాష్ట్ర రైతు జాయింట్ సెక్రటరీగా పదవులు కేటాయించారని ఆపదవులకు వన్నె తెచ్చే విధంగా పనిచేస్తామని సూరపనేని కిషోర్‌నాయుడు,ముంగర వెంకటరమణారెడ్డిలు పేర్కున్నారు .శుక్రవారం మనుబోలులో రవీంద్రరెడ్డి నివాసంలో వారికి సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పూలమాల శాలువాలతో పదవులు పొందిన ఇద్దరికి ఘన సన్మానం చేశారు.మపైన నమ్మకంతో పదువులు కేటాయించిన మాజీ మంత్రి కాకాణికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా మండల నాయకులు, హరిగోపాల్‌రెడ్డి,కడివేటి చంద్రశేఖర్‌రెడ్డి,దాసరిబాస్కర్ గౌడ్‌కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సన్మాన కార్యక్రమానికి పెద్దఎత్తున వైకాపా క్యాడర్,హాజరై సంఘీభావం తెలిపారు.ఈకార్యక్రమంలో ఎంపిపి వజ్రమ్మ,కంచి పద్మమ్మ,ఎంపిటిసి రాజేశ్వరి, సుధాకర్‌రెడ్డి, ఏలూరు బాస్కర్‌రెడ్డి, కమలాకర్‌రెడ్డి, తుపాకుల గిరి, మహేంద్ర,దయాకర్, కనిమల మల్లికార్జున, శివరాం,పెద్దఎత్తున నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి

కోట, ఏప్రిల్ 17, ప్రభాతవార్త ప్రభుత్వ ఆదేశాల మేరకు కోట మండలంలో జరిగే బడి బాట జ్ఞాన బాట కార్యక్రమంలో భాగంగా మండల విద్యాశాఖాధికారి జి.శిరీష రుద్రవరం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంను శుక్రవారం తనిఖీ చేశారు. 5 సంవత్సరాలు పైబడిన పిల్లలను ప్రభుత్వ ప్రాధమిక పాఠశాలలో చేర్చమని సూచించారు.

కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డికి అభినందనలు తెలిపిన ఆప్కాస్ ఉద్యోగుల జేఏసీ

నెల్లూరు అగ్రికల్చర్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త : కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమితులైన సందర్భంగా ఆప్కాస్ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ తమ అభినందనలు తెలియజేసింది. ఆప్ కాస్ రాష్ట్ర నాయకుడు చేమూరు రవికుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం రవి కుమార్ సహోద్యోగులతో కలిసి నెల్లూరులోని ఎమ్మెల్యే కార్యాలయంలో కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి శాలువా కప్పి పుష్ప గుచ్చం అందజేసి తమ అభినందనలు తెలియజేశారు. కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించి ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆప్కాస్ జేఏసీ నాయకులు రాజీవ్‌రెడ్డి, ప్రసన్న కుమార్, వెంకటేశ్వర్లు రెడ్డి, మనోజ్ కుమార్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కోటమిట్ట పీహెచ్‌సీలో ఫైలేరియా కిట్స్ పంపిణీ

నెల్లూరు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త -వైద్యం : నెల్లూరు నగరంలోని కోటమిట్ట పట్టణ ఆరోగ్య కేంద్రంలో ఇన్‌ఛార్జి వైద్యులు డాక్టర్ కళ్యాణ్ సారధ్యంలో ఫైలేరి యా వ్యాధిగ్రస్తులకు కిట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మానికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి వి.సుజాత హాజరై వ్యాధిగ్రస్తులకు ఫైలేరియా కిట్స్‌ను తన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో డీపీఎం డాక్టర్ సునీల్, ఇన్‌చార్జి డీఎంఓ, సబ్ యూనిట్ ఆఫీసర్ సుధాకర్‌రెడ్డి, జయరాం, రామా రావు, యూపీహెచ్‌సీ కమ్యూనిటీ ఆర్గనైజర్‌కి తిరుపతయ్య, మహిళా ఆరోగ్య కార్యకర్తలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

నారాయణ నేత్రోజ్యోతి, దంత సురక్ష శిబిరాలకు విశేష స్పందన

నెల్లూరు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త -వైద్యం : నెల్లూరు నగర ప్రజల సంపూర్ణ ఆరోగ్యం కోసం రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ చేపట్టిన ఉచితవైద్య యజ్ఞం నిరంతరాయంగా కొనసాగుతోంది. 39వ డివిజన్ తిరిస్ పేట, మూలాపేట పరిధిలోని 78,79 బూత్‌లలో నారాయణ నేత్రజ్యోతి కంటి వైద్య శిబిరం నారాయణ దంత సురక్ష ఉచిత పరీక్షలను వైద్య నిపుణులు నిర్వహించారు. క్లస్టర్ ఇన్‌ఛార్జి అన్నంగి ప్రసాద్ ఆధ్వర్యంలో సాగిన ఉచిత వైద్య శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన వచ్చింది. ఈ సందర్భంగా అన్నంగి ప్రసాద్ మాట్లాడుతూ మంత్రినారాయణ సేవా దృక్పథంతో ఇప్పటి వరకు పలు డివిజన్లలో 4వేల మందికి కంటి పరీక్షలు నిర్వహించి, అందులో 2వేల మందికి పైగా ఉచితంగా కళ్లజోడులను పంపిణీ చేశారని వెల్లడించారు. అలాగే 80 మందికి పైగా కంటి శస్త్ర చికిత్సలు, సుమారు 150 దంత శస్త్ర చికిత్సలతో పాటు మొత్తం 2300 మందికి పైగా దంత వైద్య సేవలను నారాయణ మెడికల్ కాలేజీ వైద్య సిబ్బంది అందించారని పేర్కొన్నారు. పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని ఉచితంగా అందించడమే లక్ష్యంగా మంత్రి ఈ కార్యక్రమాలను రూపొందించారని, రానున్న రోజుల్లో మరిన్ని డివిజన్లలో ఇవి కొనసాగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం శేఖర్ రెడ్డి, ప్రొఫెసర్ సుధ, ప్రెసిడెంట్ గంజాం మనోహర్, వైస్ ప్రెసిడెంట్ కే.మురళీ మోహన్, యూనిట్ ఇన్‌చార్జి పిట్ల సాయికుమార్, బూత్ బి ఎల్ సీ దీన్ దయాల్, ఒగ్గు రవళి, షేక్ సుహైల్, కో బి ఎల్ సీ షేక్ నెహా, కో ఆర్డినేటర్లు రంగ నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఉదయగిరికి చేరిన బ్రిడ్జి కోర్సు మెటీరియల్స్

ఉదయగిరి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త : మండల కేంద్రమైన ఉదయగిరి మండల విద్యాశాఖ అధికారి విద్యాశాఖ 9, 10వ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేకంగా బ్రిడ్జి కోర్సు రూపొందించింది. సంబంధిత మెటీరియల్ ఉదయగిరి ఎంఆర్సీ కార్యాలయానికి వచ్చిందని ఎంఈఓ తోట శ్రీనివాసులు తెలిపారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని తొమ్మిది జడ్పీ హైస్కూల్‌కు నాలుగు బుక్స్ గండిపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఏపీ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలకు ఐదు బుక్స్ చొప్పున మొత్తం 46 పుస్తకాలు వచ్చాయని తెలిపారు.

జనగణనకు ప్రజలు సహకరించాలి

కోవూరు, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : భారత ప్రభుత్వం నూతనంగా జనగణన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని దీనికి సంబంధించి జరుగుతున్న జనగణన సర్వేకు ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలని తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య అన్నారు. కోవూరు పంచాయతీ పరిధిలో శిక్షణ పూర్తి చేసుకున్న ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లు జనగణన సర్వే ఏ విధంగా నమోదు చేయాలి అనే విషయాలపై సర్వే చేపట్టారు. దీనికి సంబంధించి తహసీల్దార్ మాట్లాడుతూ ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటికి వెళ్లి 33 ప్రశ్నలతో కూడిన విషయాలపై సంబంధిత కుటుంబ యాజమాన్యంతో మాట్లాడి వాటిని నిర్దేశించిన యాప్‌లో పారదర్శకంగా నమోదు చేయాలన్నారు. ఏఎస్‌వో రామ్మోహన్, సూపర్‌వైజర్లు, ఎన్యుమరేటర్లు ఉన్నారు.

ఎరువుల యాజమాన్య పద్ధతులు పాటించాలి

కోవూరు, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : వ్యవసాయం సాగు చేసే ప్రతి రైతు సిఫార్సు చేసిన మోతాదులోనే ఎరువులు వాడుకుంటూ యాజమాన్య పద్ధతులు పాటించాలని సహాయ వ్యవసాయ సంచాలకులు జి. అనిత తెలిపారు. కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం గ్రామంలో శుక్రవారం యూరియా వాడకంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి రైతు ఎరువులను సక్రమంగా వాడుకుంటే భూమి కూడా సారవంతంగా ఉండడమే కాకుండా మంచి దిగుబడి కూడా వస్తుందన్నారు. అట్లు కాక రైతులు విచక్షణారహితంగా యూరియా వాడితే సాగు ఖర్చులు పెరగడమే కాకుండా చీడపీడలు కూడా సోకే అవకాశం ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి రైతు ఎకరాకు 3 బస్తాలు యూరియా మాత్రమే వాడుకోవాలన్నారు. అనంతరం పోతిరెడ్డిపాలెం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. గ్రామ వ్యవసాయ సహాయకులు నారాయణ, రైతులు ఉన్నారు.

డైట్ ద్వారా విద్యార్థుల సామర్థ్యాల పరిశీలన

కోవూరు, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : కోవూరు మండలం పడుగుపాడులోని ఉన్నత పాఠశాలలో మూడవ తరగతి విద్యార్థుల్లో అభ్యసనా సామర్థ్యాలను డైట్ నుంచి శేఖర్‌బాబు నిశిత పరిశీలన చేపట్టారు. ప్రాథమిక దశ నుంచి ప్రతి విద్యార్థి చదవడం రాయడంపై ప్రత్యేక దృష్టి సారించేలా ఉపాధ్యాయులు చొరవ తీసుకుంటే సత్ఫలితాలు వస్తాయన్నారు. దీనిని ఉపాధ్యాయులు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ అద్భుత ఫలితాలు సాధించవచ్చని ఎంఈవో-2 వై. చెంచులక్ష్మమ్మ తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

డాక్టర్ రామ్ డాక్టర్లకు ఆదర్శప్రాయుడు

కావలి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : ప్రజల మనిషి ప్రజా వైద్యులు డాక్టర్ రామ్ అని ఆయన డాక్టర్లకు ఆదర్శప్రాయుడని అధిక రాజీవ్ నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ మేఘనాథ్‌చౌదరి తెలిపారు. స్థానిక డాక్టర్ రామ్ సెంటర్ విశ్వోదయ ఆధ్వర్యంలో కావలి రాజీవ్ నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం నెల్లూరు రామచంద్రారెడ్డి ప్రజావైద్యశాల వ్యవస్థాపకులు డాక్టర్ పుచ్చలపల్లి రామచంద్రా రెడ్డి(డాక్టర్‌రామ్) వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. అనంతరం డాక్టర్ మేఘనాథ చౌదరి మాట్లాడుతూ డాక్టర్ రామ్ ప్రతిభావంతుడైన వైద్యుడని, ఉపాధ్యాయులకు, యువకులకు, సాంఘీక కార్యకర్తలకు ఆయన ప్రథమ చికిత్స నేర్పించారని, తద్వారా వేలాది ప్రాణాలను రక్షించగలిగారని కొనియాడారు. వేసవిలో వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలిపారు. రామ్‌సెంటర్ ఛైర్మెన్ దొడ్ల మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ రామ్ మనస్సున్న డాక్టర్ అని మారుమూల గ్రామాల్లోని ప్రజలకు వైద్యం అందాలని బేర్‌ఫుట్ డాక్టర్లను తయారు చేసి ఎందరో పేద ప్రజల ప్రణాలను కాపాడారన్నారు. డైరెక్టర్ కూనం తాతిరెడ్డి మాట్లాడుతూ డాక్టర్ రామ్ ఒక ప్రజావైద్యుడు జనం మనిషి అని వేలాదిమంది ప్రజలకు ఉచితంగా వైద్యం అందించిన మావనవతామూర్తి అని, డిఆర్‌కి స్ఫూర్తి అని, బీడి కార్మికుల,రిక్షా కార్మికుల న్యాయమైన కోరికల కోసం అనేక పోరాటాలు చేసి, వారికి న్యాయం చేశాడని తెలిపారు. లోక్ అదాలత్ సభ్యులు ఎం.మాలకొండారెడ్డి మాట్లాడుతూ డాక్టర్ రామ్ ఎందరో వైద్యులు అనేక ప్రాంతాలలో డాక్టర్ రామ్ ఆశయాలతో ప్రజావైద్య శాలలను స్థాపించి ప్రజలకు వైద్యసేవలను అందించారని తెలిపారు. ఈకార్యక్రమంలో పిహెచ్‌సి కమ్యూనిటీ ఆర్గనూజర్ సునీత, ఆరోగ్య కేంద్రం సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

ఘనంగా మనబడి జ్ఞాన బాట ర్యాలీ

కావలి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : కావలి పట్టణంలోని జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల పరిధిలో ఫిజికల్ డైరెక్టర్ పులి చిరంజీవి, ఇతర ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ప్రస్తుత విద్యాసంవత్సరానికి గానూ నూతన విద్యార్థుల చేరికలను ప్రోత్సహిస్తూ ఇంటింటికి వెళ్ళి తల్లిదండ్రులతో మాట్లాడి, ప్రతి బిడ్డను బడిలో చేర్పించి ప్రభుత్వ పాఠశాలలోని నిపు ణులైన ఉపాధ్యాయుల సేవలను వినియో గించు కోవాలని మనబడి జ్ఞానబాట ర్యాలీని శుక్రవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా పులి చిరంజీవి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు ప్రభుత్వ పాఠశాలలు పునాదని, మా పాఠశాలలో అత్యాధునిక వసతులు, నాణ్యమైన బోధన అందు బాటులో ఉన్నాయని, రాబోవు విద్యాసంవత్సరానికి గానూ అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలలో చేర్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పాఠశాల కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఒత్తిడిలేని విద్యను ఉపయోగించుకోవాలి

కావలి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : విద్యార్థులు ఒత్తిడి లేని విద్యను ఉపయోగించుకోవాలని కావలి శ్రీ పొట్టి శ్రీరాములు మున్సిపల్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.వెంకటేశ్వర్లు తెలిపారు. ఏపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన మన బడి జ్ఞానబాట తొలగి అడుగు మన ప్రభుత్వ బడిలో ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశికల వారోత్సవాల సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వి.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శుక్రవారం వెంగళరావునగర్ పరిసర ప్రాంతాల్లో రాబోవు విద్యాసంవత్సరం పాఠశాలలో విద్యార్థుల చేరికకు ర్యాలీ నిర్వహించి విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ అర్హత, అనుభవం కలిగిన ఉపాధ్యాయుల చేత విద్యాబోధన, ప్రతి విద్యార్థికి తల్లికి వందనం పథకం వర్తింపు, రుచి, సుచి, పౌష్టికాహారం కలిగినటువంటి డొక్కా సీతమ్మ మద్యాహ్నం భోజనం పథకం, ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్‌లు ఇతర సామాగ్రి అందిస్తామని, హస్టల్ వసతి కలదని, కావున అందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోగలరని కోరారు. ఉన్నత పాఠశాల, మోడల్ ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పడే ఆలయాలు ప్రభుత్వ బడులు



కావలి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : బాలిక సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పడే ఆలయాలు ప్రభుత్వ బడులని కావలి మండల విద్యాశాఖ అధికారి బండి గోవిందయ్య తెలిపారు. కావలి మండలంలోని తుమ్మలపెంట ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం మనబడి జ్ఞాన బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ఎంఈఓ బండి గోవిందయ్య ముఖ్య అతిధిగా పాల్గొని బాల బాలికలతో కలసి ర్యాలీలో పాల్గొని కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమఫలాలు, అవకాశాలతో పిల్లలను బాధ్యతగా చదివించాలని తల్లిదండ్రులకు హితవు పలికారు. మండలంలో మనబడి జ్ఞానబాట కార్యక్రమాన్ని అధిక పాఠశాలలో నిర్వహించినట్లు తెలిపారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల కృషితో ఇప్పటి వరకు 200మందికి పైగా బాల బాలికలను ప్రభుత్వ బడిలో చేర్పించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమాన్ని మండలంలోని వందశాతం పాఠశాలల్లో విదిగా పూర్తి చేయాలని కోరారు. 12మంది విద్యార్థులను ఒకటవ తరగతిలోచేర్చడం జరిగిందని ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీ క్రిష్ణమ్మ తెలియజేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని కె.ఝాన్సీ క్రిష్ణమ్మ, ఉపాధ్యాయినీలు ఇవి.లలిత, పి.శ్రీదేవి, బి.హంసవేణి, టి.మంజుల, జి.వరమ్మ, విద్యాకమిటీ ఛైరెమన్ ఎ.రవి, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామస్థుల, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

పోషణ పక్వాడా తో గర్భవతులకు అవగాహన

బుచ్చి ఏప్రిల్ 17 ప్రభాతవార్త : బుచ్చిరెడ్డి పాళెం మండలంలోని పంచేడు గ్రామంలో మెయిన్ అంగన్‌వాడీ సెంటర్‌లో పోషణ పక్వాడా కార్యాక్రమాన్ని నిర్వహిం చారు .ఈ కార్యక్రమాన్ని సూపర్‌వైజర్ నిర్మల పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె గర్భవతులు తీసుకోవాల్సి న జాగ్రత్తలు తెలియజేశారు. పిల్లలకు ఎలాంటి అహారం

తీసుకోవాలి చెప్పారు. జంక్ ఫుడ్ లాంటి అనారోగ్యం కలిగించే ఆహారం పెట్టకూడదని చెప్పారు. గర్భవతులు సమతుల్య ఆహారం తీసుకోవాలని సూచించారు. నూనె ,చక్కరెలను తగ్గించాలని వివరించారు.పోషకాహారం తయారు చేసుకునే విధానం, ఏ విధంగా తయారు చేసుకుంటే పోషక విలువలు పోకుండా ఉంటాయో కార్యక్రమం ద్వారా తెలియజేశారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు మస్తానమ్మ, టి.యశోద, మహిళా కార్యదర్శి ఎం.శాంతి, హెల్త్‌స్టాప్ తనూజా, అంగన్‌వాడీ హెల్పర్ గౌతమి, ఆశాకార్యకర్త సుజాత, గర్భవతులు తదితరులు పాల్గొన్నారు.

దువ్వూరు రమణమ్మ మహిళా కళాశాలలో రోట్రాక్ట్ క్లబ్‌చే ఆరోగ్యం

గూడూరు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త : దువ్వూరు రమణమ్మ మహిళా కళాశాలలో రోట్రాక్ట్ క్లబ్ తరపున ఆరోగ్యమే అనే కార్యక్ర మం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా. షరీన్ చౌదరి, సూప రిండెంట్, గూడూరు ఏరియా హాస్పిటల్ వారు పాల్గొన్నారు. డాక్టర్ విద్యార్థినులను ఉద్దేశించి, వేసవిలో ఆరోగ్యం పట్ల తీసుకో వలసిన జాగ్రత్తలు అలాగే పిల్లల్లో వచ్చే అనేక

ఆరోగ్య సమస్యలపై అవగాహన కలిగించారు. హెచ్‌పివి వ్యాక్సిన్ పై ఉన్న వివిధ అపోహలను తొలగించారు. తదుపరి విద్యార్థినుల ఆరోగ్య సమస్యల గురించి సలహాలు, సూచనలు కార్యక్రమం ఒక్కొక్కరితో వ్యక్తిగతంగా సంభాషించి వారికి తగిన వైద్య సూచనలు ఇచ్చారు. ఈ అవకాశాన్ని కళాశాల సిబ్బంది, విద్యార్థినులు వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో రోటరియన్ మయూరి, కళాశాల ప్రిన్సిపాల్, రోటరియన్ హెచ్‌పివి హనుమంతరావు, ఏరియా హాస్పిటల్ పిజి విద్యార్థిని డా. నిధ, వైస్ ప్రిన్సిపాల్ డా. గాయత్రి, రోట్రాక్ట్ క్లబ్ ప్రెసిడెంట్ సంధ్యా రాణి, సెక్రటరీ మణిమాల, పలువురు అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

యధావిధిగా వాహనాలురాక పోకలు

గూడూరు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త : చిల్లకూరు జాతీయ రహదారి నుండి గూడూరులోకి వచ్చే సర్కిల్ వద్ద రోడ్డు ప్రమాదాలు జరుగు తుండడంతో అనేక మంది మృతి చెందుతు న్నారు. దీంతో పోలీసులు చెన్నై, నెల్లూరు నుండి గూడూరు వైపు వచ్చే సర్కిల్ రహదా రిని సిమెంటు రాళ్లతో మూసివేశారు. గూడూ రు నుండి చెన్నై వెళ్లాలంటే చిల్లకూరు జాతీయ

రహదారి నుండి ఆదిశంకర కాలేజీ వరకు వెళ్లి యూటర్న్ తీసుకొని వెళ్ళవలసి ఉంటుంది. నెల్లూరు నుండి వచ్చే వాహనాలు వరగలి క్రాస్ రోడ్డు వద్దకు వెళ్లి యూటర్న్ తీసుకొని చిల్లకూరు మీదుగా గూడూరుకు వచ్చేలా పోలీసులు ఏర్పాటు చేశారు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పలువురు నాయకులు ఎమ్మెల్యే సునీల్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లారు. నెల్లూరు జిల్లా ఎస్పీతో మాట్లాడి సమస్యను వివరించి మూసివేసిన రోడ్డును పునః ప్రారంభించేలా చర్యలు తీసుకున్నారు. ఎమ్మెల్యే స్వయంగా జాతీయ రహదారి వద్దకు వచ్చి రాళ్ల తొలగింపును పర్యవేక్షించారు. యధావిధిగా రాకపోకలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకై పోలీసులు రోడ్డును మూసి వేశారని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రజల ఇబ్బందులను జిల్లా ఎస్పీకి తెలియజేశామని ఆమె వెంటనే స్పందించి రోడ్డును పునః ప్రారంభించేలా సహకరించారని ఆమెకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని వెల్లడించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు బారికేడ్లు, సిగ్నలింగ్ ఏర్పాటు చేసేలా నేషనల్ హైవే అధికారులకు తెలియజేస్తామని ఈ ప్రాంతంలో ఫ్లై ఓవర్ బ్రిడ్జి మంజూరు అయిందని త్వరలోనే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. వాహనాలు నడిపే వారు కూడా అతివేగంగా రావడం మద్యం తాగి డ్రైవింగ్ చేయవద్దని ప్రమాదాల నివారణకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసులు, బిల్లు చెంచురామయ్య, రహీం, మస్తాన్ నాయుడు, శివకుమార్, హరి కుమార్, మునిగిరీష్, నల్లపరెడ్డి వినోద్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, చంద్రమౌళి, ఓం ప్రకాష్, ప్రణీత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

బడి పిలుస్తోంది

- విద్యార్థుల చేరిక కోసం గ్రామంలో అవగాహన ర్యాలీ

తోటపల్లి గూడూరు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త: మండలంలోని పిడి కండ్రిగ ప్రాథమిక పాఠశా లలో శుక్రవారం బడి పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం భాగంగా 5 సంవత్సరాలు పూర్తి చేసిన విద్యార్థులను పాఠశాలలో చేర్పించేందుకు గ్రామంలో అవగా హన ర్యాలీ చేపట్టారు. ప్రభుత్వ పాఠశాలల్లో

అందిస్తున్న మౌలిక వసతులు, విద్యా సదుపాయాలపై విద్యార్థులు, తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు వివరించారు. అలాగే పాఠశాలకు అనుబంధంగా ఉన్న అంగన్వాడీ కేంద్రంలో 18వ పోషణ్ పక్వాడా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జంక్ ఫుడ్ వల్ల కలిగే నష్టాలు, ఆరోగ్యకరమైన ఆహారం ప్రాముఖ్యతపై పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరస్వతి గర్భిణీలు, బాలింతలు మరియు విద్యార్థులకు అవగాహన కల్పించారు. అంగన్వాడీ కార్యకర్తలు మంచి ఆహారపు అలవాట్లపై ప్రదర్శనలు నిర్వహించడంతో పాటు గ్రామంలో ర్యాలీ చేపట్టి ప్రజల్లో చైతన్యం కలిగించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లికార్జున, అంగన్వాడీ సిబ్బంది సుబ్బు, కామాక్షి, చెంచమ్మ, సచివాలయ సిబ్బంది నికిత, స్వరూప, మధ్యాహ్న భోజన నిర్వాహకులు కృపావతి, షకీలా, తల్లిదండ్రులు, గ్రామస్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యావంతులు సెన్సస్ స్వీయ గణనను సద్వినియోగం చేసుకోవాలి

తోటపల్లి గూడూరు, ఏప్రిల్ 16, ప్రభాతవార్త: జనగణన 2027లో భాగంగా స్వీయ గణన ప్రక్రియకు ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని మండలంలోని విద్యావంతులు వినియోగిం చుకో వాలని మండల ఛార్జ్ అధికారి, తహశీల్దార్ సుధీర్ సూచించారు. ఏప్రిల్ 16 నుండి 30 వరకు ప్రతి

ఒక్కరూ తమ ఇళ్ల నుంచే మొబైల్ ద్వారా స్వీయ గణన పూర్తి చేసుకునే వీలుందని తెలిపారు.ఈ సందర్భంగా తోటపల్లి గూడూరు ఎమ్‌పీడీఓ కార్యాలయంలో జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యురాలు వై. శేషమ్మ, ఎంపీటీసీ కె. రఘుబాబు తదితరులు ఫీల్డ్ ట్రైనర్ ఎం. భాస్కర్ మార్గదర్శకత్వంలో, తహశీల్దార్ సుధీర్ మరియు పరిపాలనాధికారి సి.హెచ్. లక్ష్మణ్ కుమార్ సమక్షంలో స్వీయ గణనలో పాల్గొన్నారు. మండలంలోని వివిధ కార్యాలయాల్లో ఉద్యోగులు కూడా ఈ ప్రక్రియలో భాగస్వాములయ్యారు. ఇక మే 1 నుండి ప్రారంభమయ్యే క్షేత్రస్థాయి ఇండ్ల గణనకు సంబంధించి గణకులకు శిక్షణ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. మొత్తం 98 మంది సచివాలయ సిబ్బంది గణకులుగా, 17 మంది మండల స్థాయి అధికారులు పర్యవేక్షకులుగా పాల్గొననున్నారు. వీరిని మూడు బ్యాచ్‌లుగా విభజించి ప్రతి బ్యాచ్‌కు మూడు రోజులపాటు శిక్షణ ఇస్తున్నారు. మొదటి బ్యాచ్‌కు శిక్షణ ముగిసిన సందర్భంగా తహశీల్దార్ సుధీర్ ప్రతిజ్ఞ చేయించి ఉపన్యాసం ఇచ్చారు. రేపటి నుండి రెండవ బ్యాచ్‌కు ఎమ్‌పీడీఓ కార్యాలయంలో శిక్షణ ప్రారంభం కానుంది. ఈ కార్యక్రమంలో ఏఓ లక్ష్మణ్ కుమార్, డీటీ శివయ్య, ఏఎస్ఓ రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

తీరప్రాంత మత్స్యకారుల భద్రతకు గస్తీ పడవలు

తోటపల్లి గూడూరు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త : తీరప్రాంత మత్స్యకారుల భద్రతను మరింత బలోపేతం చేయడానికి కీలక నిర్ణయం తీసుకున్నారు. పొరుగు రాష్ట్రాలైన పుదుచ్చేరి, తమిళనాడు ప్రాంతాలకు చెందిన మత్స్యకారులు ఆంధ్ర జలాల్లోకి చొరబడి అక్రమంగా చేపల వేట నిర్వహించడం వల్ల మత్స్య సంపదకు నష్టం కలుగుతున్న నేపథ్యంలో ఈ చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఈ సమస్యకు శాశ్వత

పరిష్కారం కోసం తేది 17.04.2026న జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో రెండు యాంత్రిక పడవలను గస్తీ కోసం కొనుగోలు చేయడానికి సభ్యులు ఆమోదం తెలిపారు. తీరప్రాంతంలోని తొమ్మిది మండలాల నుంచి ఇరవై మంది మత్స్యకారులను ఎంపిక చేసి, రెండు సమూహాలుగా ఏర్పాటు చేయనున్నారు. ప్రతి సమూహానికి ప్రభుత్వం పూర్తిగా రాయితీతో అధిక సామర్థ్యం గల ఇంజన్లతో కూడిన యాంత్రిక పడవలను అందించనుంది. ఈ పడవలు తీరప్రాంతం వెంబడి నిరంతరం గస్తీ నిర్వహిస్తూ, అక్రమ చేపల వేటను అరికట్టడంలో కీలక పాత్ర పోషించనున్నాయి. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన మత్స్యాభివృద్ధి పథకం కింద ఈ పడవలను కొనుగోలు చేసి, ఆయా సమూహాల నియంత్రణలో ఉంచనున్నారు. జిల్లా స్థాయి కమిటీ ఆమోదించిన లబ్ధిదారుల జాబితాను రాష్ట్ర స్థాయి కమిటీకి పంపించినట్లు అధికారులు వెల్లడించారు. రాష్ట్ర స్థాయి ఆమోదం అనంతరం మూడు నెలల్లోపు ఈ యాంత్రిక పడవలను లబ్ధిదారులకు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని నెల్లూరు జిల్లా మత్స్య శాఖ సంయుక్త సంచాలకులు కే శాంతి, తోటపల్లి గూడూరు సహాయ సంచాలకులు చాంద్ భాషా తెలిపారు.

స్టేట్ ర్యాంకులతో జీవనజ్యోతి కళాశాల సత్తా

కొడవలూరు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త : మండలంలోని నార్త్ రాజుపాలెంలో ఉన్న జీవనజ్యోతి జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఘనవిజయం సాధించింది. విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచడంతో కళాశాలలో విజ యోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల యాజ మాన్యం అభినందించింది. క్యాంపస్ ఇన్‌చార్జి ఓబులేష్ మాట్లాడుతూ, కళాశాల ప్రారంభించిన తొలి సంవత్సరంలోనే విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించడం గర్వకారణమన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా స్టేట్ ర్యాంకులు సాధించి సంస్థ ప్రతిష్ఠను పెంచారని తెలిపారు. విద్యార్థులను ఆణిముత్యాల్లా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని, ఈ విజయాలు అందుకు నిదర్శనమని పేర్కొన్నారు. అలాగే ఈ కళాశాలలో విద్యార్థులకు అన్ని వసతులతో పాటు హాస్టల్ సదుపాయం, భోజన సదుపాయాలు సమృద్ధిగా కల్పిస్తున్నట్లు తెలిపారు. కళాశాల అభివృద్ధికి సహకరించిన కరస్పాండెంట్ రామిరెడ్డి, చైర్మన్ వై. అమర్నాథ్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రధాన

విజయాలు: ఎంపీసీ విభాగంలో భవిత, సయ్యద్ ఇలియాజ్ 470 మార్కులకు గాను 465 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు.బైపీసీ విభాగంలో ఉమేరా, మహమ్మద్ అలీ, మహేష్ రెడ్డి వరుసగా 448, 444, 444 మార్కులు సాధించి ప్రతిభ చాటారు.విశేష ఫలితాలు:ఈ ఏడాది కళాశాల నుంచి 149 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, వారిలో 90 మంది ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించడం గమనార్హం. ఈ స్థాయి ఫలితాలు రావడం పట్ల యాజమాన్యం ఆనందం వ్యక్తం చేసింది.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపక అధ్యాపకులు పాల్గొని విజేతలను అభినందించారు.

గ్రామ పంచాయితీ కార్యాలయము - కృష్ణపట్నం

ముత్తుకూరు మండలం, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా.

ఆర్.ఓ.సి.నెం.01/2026 తేది: 17.04.2026

టెండర్ ప్రకటన

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, ముత్తుకూరు మండలం, కృష్ణపట్నం గ్రామ పంచాయితీకి 2026-2027 సంవత్సరమునకు ఈ క్రింది షెడ్యూలులో తెలిపిన ప్రకారం నేలటూరు గ్రామ పంచాయతి కార్యాలయం నందు పంచాయితి అభివృద్ధి అధికారిగారిచే గాని లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డ్ టెండర్లు తేది. 24.04.2026న బుధవారం ఉదయం గం॥ 10.00 నుండి మధ్యాహ్నం గం॥ 1.00 వరకు స్వీకరించబడును. మరియు అదేరోజు మధ్యాహ్నం గం॥ 3.00 లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో సీల్డ్ టెండర్లు తెరవబడును. టెండరు దాఖలు చేయువారు క్రింది తెలిపిన విధంగా ధరావత్తు చెల్లించి పాల్గొనవలెను. ధరావత్తు చెల్లించని టెండరు అంగీకరించబడవు.

షెడ్యూలు

వ.నెం.	టెండర్ వివరములు	ధరావత్తు
1	2026-27 ఆర్థిక సంవత్సరమునకు ప్రజారోగ్య పారిశుద్ధ్య సామాను దఫాలు వారీగా సరఫరా	రూ.500
2	2026-27 ఆర్థిక సంవత్సరమునకు వీధి దీపాల విడి భాగాలు సరఫరా చేయుట	రూ.500
3	2026-27 ఆర్థిక సంవత్సరానికి వీధులు శుభ్రం చేయుటకు స్వీపర్లు-4 నలుగురు, CPWS స్కీమ్-త్రాగునీరు సరఫరా, RO ప్లాంట్ నిర్వహణకు-4 నలుగురు, పంపు ఆపరేటర్లు-(5) ఐదు, పారిశుద్ధ్య వాహనం నిర్వహణకు డ్రైవర్-2 ఇద్దరు, మొత్తం 15 మందిని కాంట్రాక్ట్ పద్ధతిన సరఫరా చేయుట (GOMS No:551)	రూ.5000

సం/- రావుల వెంకటేశ్వర్లు పంచాయతీ అభివృద్ధి అధికారి, కృష్ణపట్నం

ముగిసిన సెన్సస్ రెండవ విడత శిక్షణ

మర్రిపాడు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త : మర్రిపాడు మండలంలోని నందవరం ఆదర్శ పాఠశాల లో నిర్వహించబడుతున్న జనాభా గణన రెండవ విడత మూడురోజుల శిక్షణా కార్యక్రమం శుక్రవారంతో విజయవంతంగా ముగిసింది. ఈ శిక్షణలో ఎన్యు మరేటర్లు, సూపర్‌వైజర్లకు గణాంక సేకరణ విధా నాలు, డిజిటల్ పరికరాల వినియోగం , ఫీల్డ్‌లో ఎదురయ్యే సమస్యలకు పరిష్కార మార్గా లపై ఫీల్డ్ ట్రైనర్లు సమగ్ర అవగాహన కలిపం చారు. ముగింపు కార్యక్రమంలో మండల తహసిల్దార్ అనిల్‌కుమార్ మాట్లాడుతూ శిక్షణ పొందిన సిబ్బంది క్షేత్ర స్థాయిలో నిబద్ధతతో పనిచేసి, జనాభా గణణ 2027 కార్యక్రమాన్ని విజ యవంతం చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఫీల్డ్ ట్రైనర్‌లు హరనాథ్, కలిశెట్టి రాజేంద్రకుమార్, ఎఎస్ఒ రామ్‌కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజి కాలువలో పూడికతీత పనులు ప్రారంభం

కోట, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : కోట మండలం చెందోడు గ్రామంలో డ్రైనేజి కాలువల్లో పూడిక తీయకపోవడంతో దుర్వాసన వెదజల్లుతుందని గ్రామస్థులు ప్రత్యేక అధికారి అరవింద్‌కు ఫిర్యాదు చేశారు. ఆ మేరకు శుక్రవారం టిడిపి నాయకులు బి.రఘురామయ్య ఆధ్వర్యంలో జెసిబి సహాయంతో పూడిపోయిన కాలువ పను లను చేపట్టారు. బ్రిటీష్ హయాం నాటి నుంచి ఉన్న పంట కాలువను కూడా ఓ వ్యక్తి ఆక్రమి ంచారని ఫిర్యాదు చేశారు. ఆ కాలువ పనులు

కూడా చేపట్టాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు. కాలువ పూడిపోయినందున దోమలు పెరిగిపోయి వివిధ రకాల వ్యాధులు సోకుతాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పూడిక తీయకపోవడంతో ఇళ్లకు సమీపంలో బోర్లలోకి మురికినీరు ఇంకిపోవడంతో తాగునీరు కలుషితంగా మారుతుందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో అధికారులు కాలువ పూడిక తీత పనులు చేపట్టారు. గ్రామస్థులు సహకరిస్తే గ్రామంలోని అన్ని మురికి కాలువల్లో పూడిక తీయిస్తామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జలసంఘం అధ్యక్షులు మేకల శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు బీజేపీ కృషి

నెల్లూరు అగ్రికల్చర్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త : సామాజిక సమరసత ఉత్సవాల పేరుతో భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతోత్సవాలను భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నామని బీజేపీ జాతీయ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి

సురేష్‌రెడ్డి తెలిపారు. నెల్లూరులోని భారతీయ జనతాపార్టీ ప్రధాన కార్యాలయంలో బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు డీఎస్ పరశురాం అధ్యక్షతన శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంబేద్కర్ జయంతి క్రీడోత్సవాల పోస్టర్‌ను ఎస్సీ మోర్చా నాయకులతో కలిసి సురేష్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్ పేయి తన పాలనలో రాజ్యాంగబద్ధంగా ఉన్న రిజర్వేషన్లను మరో 10 ఏళ్ల పాటు పొడిగించడం జరిగిందని గుర్తు చేశారు. ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించిన ఘనత వాజ్‌పేయికి దక్కిందన్నారు. అంబేద్కర్ చిత్రపటాన్ని ఆయన హయాంలోనే పార్లమెంట్‌లో ఆవిష్కరించారని తెలిపారు. నేడు మన ప్రధాని నరేంద్ర మోడీ ఆయన అడుగుజాడల్లోనే నడుచుకుంటూ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తున్నారని చెప్పారు. 2014 నుంచి ఈనాటి వరకు కూడా అంబేద్కర్ లేకపోతే మేము ఎక్కడ ఉన్నామని, బడుగు బలహీన వర్గాలకు నిమ్న వర్గాలకు అంబేద్కర్ ద్వారానే అత్యున్నత గౌరవం లభించిందని ప్రధాని నరేంద్ర మోడీ విశ్వసిస్తున్నారని తెలిపారు. అన్ని వర్గాల అభివృద్ధిని అందరి కృషితో ముందుకెళ్తున్నామని, రిజర్వేషన్ల యొక్క ఫలాలను అనుభవించేలా అభివృద్ధి కార్యక్రమాలలో దళిత, బడుగు బలహీన వర్గాలను మిళితం చేస్తూ ముందుకు తీసుకుపోయే క్రమంలో రాజ్యాంగ నిర్మాణం చేసిన బాబా సాహెబ్ అంబేద్కర్ యొక్క జీవితం తనకు ఆదర్శమని నరేంద్ర మోడీ తెలియజేశారని వివరించారు. అంబేద్కర్ పుట్టిన మధ్యప్రదేశ్‌ను అభివృద్ధి చేయడమే కాకుండా ఆయన, ఆయన తండ్రి నివసించని ప్రాంతంలో అంబేద్కర్‌కు సంబంధించిన అవశేషాలను అక్కడ ప్రదర్శనకు పెట్టడం జరిగిందన్నారు.మహారాష్ట్రలో ఆయన పోరాటం సాగించిన ప్రాంతాన్ని గుర్తించి, ఆ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఆ ప్రాంతాన్నిఅభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. లండన్‌లో బిజినెస్ ఎకానామిక్స్‌లో ఆయన చదువుకున్న కళాశాలను మ్యూజియం చేసేందుకు ప్రయత్నం జరిగిందన్నారు. ఇలా ప్రభుత్వం ఐదు పంచ తీర్థాలను గుర్తించి, అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం జరుగుతుందని చెప్పారు. అంబేద్కర్ జయంతోత్సవాలలో భాగంగా ఈనెల 19,20 తేదీలలో రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అధ్యక్షతన మారథాన్, ఆటల పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ క్రీడల్లో ఎస్సీ వర్గాలకు పెద్ద పీట వేస్తూ అనేక మంది వృత్తి కళాకారులను గుర్తించి భాగస్వాములను చేస్తున్నామని చెప్పారు. అంబేద్కర్ జయంతి వారోత్సవాలలో భాగంగా డప్పు కళాకారులు పది వేల మందితో ఈనెల 22వ తేదీ విశాఖపట్నంలో ప్రదర్శన నిర్వహించడం జరుగుతుందన్నారు. 31 రాష్ట్రాల్లో క్రీడోత్సవాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తొలుత బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు డీఎస్ పరశురామ్ మాట్లాడుతూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు పనతుల సురేష్ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతోత్సవాలను ఘనంగానిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా నిర్వహించే క్రీడోత్సవాలలో భాగంగా ఈనెల 19,20,22న తిరుపతిలో క్రీడోత్సవాలు, విశాఖపట్నంలో మారథాన్ నిర్వహిస్తున్నామని, ఈనెల 22వ తేదీ విశాఖపట్నంలో పది వేల మంది డప్పు కళాకారులతో ప్రదర్శన నిర్వహిస్తున్నామని వెల్లడించారు. భారతీయ జనతా పార్టీ శ్రేణులు, కళాకారులు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.ఉదయ్ కుమార్, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గురవయ్య, బీజేపీ జిల్లా వైస్ ప్రెసిడెంట్ మొద్దు శ్రీనివాసులు, రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి బైరి శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు అశోక్, ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు ముక్కు రాధాకృష్ణ గౌడ్, మీడియా ఇన్‌చార్జి చిన్నారెడ్డి శ్రీనివాసులురెడ్డి, సునీల్ కుమార్‌రెడ్డి, ప్రశాంత్, సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

బీసీ కులాల గణాంకాలు తేల్చాలి.. బీసీలకు చట్ట సభలలో రిజర్వేషన్ కల్పించాలి

నెల్లూరు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త-వైద్యం : రాష్ట్ర అధ్యక్షులు వుల్లిపాయల శంకరయ్య బీసీ స్టూడెంట్ ఫెడరేషన్ కార్యాలయం నందు విలేకర్ల సమా వేశంలో మాట్లాడుతూ భారతదేశ వ్యాప్తంగా బీసీలు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నందున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమగ్ర కుల గణన చేపట్టాలి అదే విధంగా బీసీ కులాల వారీగా వారి జనాభా దామాష ప్రకారం రిజర్వేషన్‌ను కల్పించాలి బీసీ



ఇండస్ట్రియల్ పాలసీని ఏర్పాటు చేసి అర్హులైన బీసీ విద్యార్థులకు 5 కోట్ల రూపాయల వరకు వడ్డీ లేని రుణాలు ఇవ్వాలి బీసీ విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను పూర్తిగా ఉచితంగా అందించాలి విద్యాహక్కు చట్టం పూర్తిగా అమలు జరుగట లేదు. కొన్ని విద్యాసంస్థలు విద్యాహక్కు చట్టాన్ని పూర్తిగా అర్థం లేని లొసుగులు పెట్టి సీట్లు ఇవ్వలేదు. కాబట్టి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పై డిమాండ్స్ అమలు చేయాలని కోరారు. పై కార్యక్రమంలో బీసీ నాయకులు పాల్గొన్నారు.

కొండ బిట్రగుంట దేవస్థానానికి అన్నప్రసాద తయారీ పరికరం వితరణ

బిట్రగుంట ఏప్రిల్ 17 ప్రభాతవార్త : బోగోలు మండలం కొండ బిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానము నందు స్వామి వారి అన్నదాన భవనము నందు స్టీమ్ ద్వారా అన్నప్రసాదం తయారీ చేయు పరికరం ను జక్కేపల్లి గూడూరు గ్రామానికి చెందిన గుణపాటి రఘువర్ధన్ రెడ్డి అనే అనే దాత శుక్రవారం వితరణగా అందజేశారని ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీరామ్ మాల్యాద్రి, కార్యని ర్వహణ అధికారి ఆరవ రాధాకృష్ణన్ తెలిపారు ఆ

పరికరాన్ని స్వామి వారికి సమర్పించి అన్నదాన భవనము నందు అమర్చడం జరిగినది. వాటి విలువ సుమారు 3 లక్షల 30 వేల రూపాయలు ఉంటుందని వారు పేర్కొన్నారుఈ సందర్భంగా వారు మాట్లాడు తూ మాట్లాడుతూ ఈ పరికరం ద్వారా భక్తులకు మరింత లబ్ధి చేకూరింది ఇప్పుడు అన్నప్రసాద వితరణ మరింత త్వరగా మరియు మరింత రుచికరంగా ఉంటుంది అని తెలియజేశారు. దాతలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

బిట్రగుంట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో దొంగలు పడ్డారు బాత్రూంలో స్టీల్ ట్యాప్‌లను దొంగిలించిన దొంగ ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన

బిట్రగుంట ఏప్రిల్ 17 ప్రభాతవార్త : బిట్రగుంట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అర్ధరాత్రి ఓ దొంగ కళాశాల ప్రాంగణంలో అమర్చిన సీసీ కెమెరాలు ధ్వంసం చేసి, బాత్రూం తాళాలను పగలగొట్టి అందులోని స్టీల్ టాపులను దొంగలు దోచుకెళ్లారు. ఈ విషయంపై బిట్రగుంట పోలీస్ స్టేషన్లో కళాశాల అధ్యాపకులు కంప్లైంట్ చేశారు.



జలదంకిలో పిఎం ముక్త్ భారత్ అబియాన్

జలదంకి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త : మండల కేంద్రమైన జలదంకిలో శుక్రవారం ప్రధానమంత్రి టిబీ ముక్త్ భారత్ అభయాన్ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక సచివాలయంలో జరిగిన ఈ 2.0 ఎక్స్‌రె స్క్రీనింగ్ టెస్ట్ దాదాపు 100 మందికి చేశారు.క్షయ వ్యాది పూర్తి నిన్మూలనలో భాగంగ కావలి టిబి యూనిట్, జలదంకి ప్రాదమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వ ర్యంలో జరిగింది. 14ఏళ్ళు పైబడిన ప్రతి ఒక్కరు ఈటెస్ట్ చేయించుకోవాలని క్షయ రహిత భారత

దేశాన్ని నిర్మించడంలో అందరు భాగస్వాములను చేయడమే దీని ముఖ్య వుద్దేశ్యమని సిబ్బంది తెలియ జేశారు.కార్యక్రమంలో ఎన్‌టిఇపి ఇబ్బంది,జలదంకి పిహెచ్‌సి సిబ్బంది పాల్గొన్నారు.గురు,శుక్ర వారాలలో పరీక్షలు చేసినట్టు వారు వివరించారు.

విగ్రహ దిమ్మెను డీకొన్న మిని వ్యాన్

జలదంకి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త: జలదంకి మండలం జమ్మలపాళెంలో కెయెరోడ్‌ను ఆనుకొని నిర్మించివున్న దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహ దిమ్మెను శుక్రవారం తెల్లవారు జామున మిని వ్యాను డీకొంది. ఈ సంఘటనలో డ్రైవర్‌కు స్వల్ప గాయాలైనాయి.స్థానికుల కదనం మేరకు కడప నుంచికావలివైపు వెళుతున్న వ్యాను డ్రైవర్ కునుకు పాటుతో ఈప్రమాదానికి కారణమని చెబుతు

న్నారు.తెల,తెల వారుతున్న సమయంలో ఒక్కసారిగ పెద్ద శబ్దం వచ్చిందని దీంతో కంగారుపడిన చుట్టుప్రక్కల నివాసాలవారు కంగారుపడి రోడ్ మీదకు వచ్చి పరికించి చాశామని తెలిపారు.అయితే అప్పటికే డ్రైవర్ గాయా.లతో రోడ్‌పై కూర్చోని వుండడం గమనించి 108 అంబులెన్స్‌కు సమాచారమిచ్చామని దీంతో చికిత్సకై డ్రైవర్‌ను కావలి ఏరియా వైద్యశాలకు తరలించారని వివరించారు.

నేటితో తొలివిడత శిక్షణ ముగింపు : స్ఫూర్తి రెడ్డి

కొడవలూరు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త : మండలంలోని నార్త్ రాజుపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో గృహ గణన శిక్షణా కార్యక్రమం విజయ వంతంగా నిర్వహించారు. ఈ శిక్షణకు సంబంధించిన తొలి విడత నేడు ముగిసింది. ఈ కార్యక్రమాన్ని స్థానిక తహశీల్దార్ కె. స్ఫూర్తి రెడ్డి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మే 1 నుంచి

31 వరకు జరిగే గృహ గణన కార్యక్రమాన్ని ప్రతి సిబ్బంది సమర్థవంతంగా, బాధ్యతతో నిర్వహించాలని సూచించారు. ప్రతి ఇంటి వివరాలను ఖచ్చితంగా నమోదు చేయడం ఎంతో ముఖ్యమని, ఎటువంటి పొరపాట్లు లేకుండా జాగ్రత్తగా పని చేయాలని ఆమె తెలిపారు. గృహ గణన ద్వారా ప్రభుత్వానికి అవసరమైన సమాచారం సేకరించబడుతుందని, అందువల్ల ఈ ప్రక్రియను అత్యంత క్రమబద్ధంగా నిర్వహించాలని తహసీల్దార్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న సిబ్బంది శిక్షణ ద్వారా పూర్తి అవగాహన పొందారని, రాబోయే రోజుల్లో తమ బాధ్యతలను విజయవంతంగా నిర్వర్తిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఓ గాయత్రి, ట్రైనర్స్ నాగభూషణం, శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను ఉపయోగించుకోవాలి

కోవూరు, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు విద్యాపరమైన వస్తువులు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని, దీనిని దృష్టిలో పెట్టుకుని తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఎంఈవో-2 వై. చెంచులక్ష్మమ్మ అన్నారు. కోవూరులోని పెళ్లకూరు కాలనీలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా

డుతూ ప్రతి ప్రభుత్వ పాఠశాలలో మంచి ప్రావీణ్యం, శిక్షణ పొందిన ఉపాధ్యాయుల పర్యవేక్షణలో పాఠాలు బోధించడం జరుగుతుందన్నారు. ప్రతి విద్యార్థికి సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యాకిట్లుతో పాటు 3 జతల యూనిఫామ్ కూడా అందజేయడం జరుగుతుందన్నారు. వీటితో పాటు ప్రతి విద్యార్థికి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా ప్రతి రోజూ నాణ్యమైన ఉచిత భోజనం, రాగి జావ కూడా అందించడం జరుగుతుందన్నారు. ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన పాల్ ల్యాబ్, కంప్యూటర్ శిక్షణ తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్నారన్నారు. ఇటువంటి మంచి వసతులు ఉన్న ప్రభుత్వ పాఠశాలలను పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలన్నారు. ప్రధానోపాధ్యాయుడు రమేష్‌నాథ్ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు ఉన్నారు.

సిద్ధార్ధా బాలికల కళాశాల బాలికలకు వరం లాంటింది

- డాక్టర్ సత్యప్రియ

బుచ్చి ఏప్రిల్ 17 ప్రభాతవార్త ఐదు సంవత్సరాల క్రితం బాలికల జూనియర్ కళాశాలగా ఏర్పాటు చేసిన సిద్ధార్ధా జూనియర్ కళాశాల అద్భుత ఫలితాలు సాధిస్తు దినదిన ప్రవర్ధమానం చెందడం అభినం దనీయ మని గైనికాలజిస్టు డాక్టర్ సత్యప్రియ ప్రశంసించారు. ఇంటర్ మీడియట్‌లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఆమె మెమెంటోలు ఇచ్చి అ భినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు పిల్లలు ఒక లక్ష్యంతో చదవాలని అన్నారు. కేవలం మార్కుల కోసమే చదవకూడదని చెప్పారు. చదు వుతో పాటు క్రమశిక్షణ కూడా చాలా అవసరమని అన్నారు. తల్లిదండ్రులకు బిడ్డల మీద ఎన్నో ఆశలు ఉంటాయి వాటిని కూడా పరిగణలోకి తీసుకొని ముందుకు వెళ్లాలని సూచించారు. అనంతరం సీనియర్ ఉపాధ్యాయులు సుబ్బారెడ్డి, రైన్‌బో స్కూల్ కరస్పాండెంట్ టి.చిట్టిబాబు, కళాశాల ప్రిన్సిఫల్ విద్యాసాగర్, అకడమిక్ డీన్ బాలకృష్ణా, ఉపాధ్యాయులు రామకృష్ణా విద్యార్థులకు తమ సందేశాన్ని ఇచ్చారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎస్‌కె హర్షియాభాను 470 మార్కులకు 461 మార్కులు , ఎం.శెశిరా 460 మార్కులు, ఎస్‌కె.సుహానా 459, డి దివ్యలక్ష్మీ ప్రసీద 458 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఇంటర్ మీడియట్‌లో వై .యోగ హర్షిణి వెయ్యి మార్కులకు 987 మార్కులు, ఎం అక్షయ్య 987 మార్కులు, ఆర్ సుమహరిణి 987, ఎస్‌కె నషియా 986 మార్కులు, కెకె హరిణి 986 మార్కులు, సాధించారు. మొదటి సంవత్సరంలో 25 మంది మంది బాలికలు 4 వందల పైన మార్కులు సాధించారు. అలాగే ద్వితీయ సంవత్సరం 29 మంది 9వందల పైన మార్కులు సాధించారని ఆ విద్యార్థులను తల్లిదండ్రులతో పాటు ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

శక్తి యాప్ పై మహిళకు అవగాహన

గూడూరు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త గూడూరు పట్టణంలోని సొసైటీ ప్రాంతంలో ఉన్న రోటరీ క్లబ్ నందు మహిళలు బాలికల రక్షణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకటవ పట్టణ ఎస్.ఐ మనోజ్ కుమార్ మాట్లాడుతూ మహిళల రక్షణ కొరకు రాష్ట్ర ప్రభుత్వం శక్తి యాప్‌ను తీసుకు వచ్చిందన్నారు. ఇటీవల మహిళల పై జరుగుతున్న నేరాల నేపథ్యంలో ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో శక్తి యాప్ ద్వారా ఒక్క క్లిక్ తోనే పోలీస్‌ల సహాయం పొందవచ్చు అన్నారు. అనంతరం మహిళా చట్టాల పై అవగాహన కల్పించారు. డిప్యూటీ ఎంపీడీవో మోహన్ సిడిపివో మెహబూబీ, సూపర్వైజర్లు, మెప్మా అధికారులు, పి.హెచ్. సి డాక్టర్ రేష్మ, ఆశా వర్కర్లు, పాల్గొన్నారు.

ఎన్‌బీకేఆర్ కు జాతీయ స్ధాయి ప్రతిష్టాత్మక పురస్కారం

కోట, ఏప్రిల్ 17, ప్రభాతవార్త : కోట మండలం విద్యానగర్ ఎన్‌బీకేఆర్ ఐఎస్‌టికి విద్యార్థులకు మరోసారి జాతీమ స్ధాయిలో మ ప్రతిభను చాటారు. ఇటివల నిర్వహించిన ఎస్.ఎ.ఈ.ఐ.ఎస్.ఎస్ బైసికిల్ డిజైన్ కాంపిటీషన్ 2026 కశాశాల టీమ్‌చారియట్ జట్టు మానవరబిలిటి విభాగంలో జాతీయ స్ధాయిలో మూడువ బహమతిని సొంతం చేసుకుంది. దేశ వ్యాప్తంగా ఇంజినీరింగ్ విద్యార్థుల కోసం నిర్వహించే ఈ ప్రతిష్టాత్మక పోటీలు భైసికిల్ డిజైన్, తయారీ, పనితీరు సృజనాత్మకత వంటి అంశాలు పై విద్యార్థులు నైపుణ్యంను చక్కగా ప్రదర్శించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి విద్యార్థులను అభినందించారు. అదే విధంగా టీమ్ చారియట్ సభ్యులను ను కూడా రామ్‌కుమార్ రెడ్డి అభినిందించారు. భవిష్యత్‌లో మరెన్నో విజయాలను సోంతం చేసుకోవాలని రామ్ కుమార్ రెడ్డి ఆంకాక్షించారు. ఎస్.ఎ.ఈ.క్లబ్ ఫ్యాకల్టీ అడ్వైజర్లు, డాక్టర్, వై. అశోక్‌కుమార్‌రెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి, డా.పి.శ్రీహరిరెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్.ఎం.శ్రీనివాసులను అభినిందించారు.

అబ్దుల్ అజీజ్‌కు శుభాకాంక్షలు తెలిపిన నెల్లూరు బిషప్

నెల్లూరు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త-వైద్యం టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమితులైన ఏపీ వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్‌ను నెల్లూరు బిషప్ పిల్లి ఆంథోని దాస్, ఫాదర్స్ జోసెఫ్, రోజారియో హరనాథపురంలోని అజీజ్ నివాసంలో ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు అబ్దుల్ అజీజ్ నివాసంలో ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

వైభవంగా కనకదుర్గమ్మ తల్లి పల్లకీసేవ

బుచ్చి ఏప్రిల్ 17 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెంలోని దుర్గా నగర్‌లో కొలువైవున్న శ్రీకనకదుర్గా అమ్మవారి ఆలయంలో శుక్రవారం అమ్మవారికి వైభవంగా పల్లకీసేవ కార్యక్రమం జరిగింది. భక్తులు పెద్దఎత్తున పాల్గొని అమ్మవారి పల్లకీసేవను మోశారు. ఉభయకర్తలుగా సిరిమామిళ్ళ రవిబాబు, నళిని వ్యవహరించారు. కార్యక్రమంలో ఆలయ గౌరవాధ్యక్షులు పుట్టా సుబ్రమణ్యంనాయుడు, కౌన్సిలర్ పుట్టా లక్ష్మీకాంతమ్మ మరియు బందువులు పాల్గోన్నారు.

మలిశెట్టిని సత్కరించిన పలువురు టిడిపి నేతలు

కావలి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఏఎంసి ఛైర్మెన్ మలిశెట్టి వెంకటేశ్వర్లు రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా పట్టణంలోని పలువురు టిడిపి నేతలు, కార్యకర్తలు, ప్రముఖులు ఆయన అభిమానులు పూల బొకేలు అందజేసి శాలువాలు, పూల మాలలతో ఘనంగా సత్కరించి స్వీట్లు తినిపించి పంచిపెట్టి హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలియజేసి అభిమానాన్ని చాటుకోవడం జరిగింది.

జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశం వాయిదా

నెల్లూరు కలెక్టరేట్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశం జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అధ్యక్షతన 18వ తేది శనివారం 10.30 గంటలకు స్థానిక నూతన జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరగాల్సిన సమావేశం అనివార్య కారణాలు చేత రద్దు చేయబడినది. తదుపరి సమావేశ వివరాలు తెలియజేయడం జరుగుతుందని తెలిపారు.

చమత్కార సాహిత్యం వ్యక్తిత్వ వికాసాన్ని కలిగిస్తుంది

నెల్లూరు క్రైం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త: తెలుగు, సంస్కృత భాషలలోని చమత్కార సాహిత్యం వ్యక్తిత్వ వికాసాన్ని కలిగించి జాతిని మేల్కొలుపుతుందని భాషా ప్రవీణ ఎం. కృష్ణకిషోర్ పేర్కొన్నారు. నగరంలోని టౌన్ హాల్ ఆవరణలో ఉన్న వర్ధమాన సమాజం రీడింగ్‌హాల్‌లో చేతన సంగీత సాహిత్య సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని, చమత్కార సాహిత్య సౌరభాలు అనే అంశంపై ఉపన్యసించారు. కవులు తమకు ఎదురైన అనుభ వాలను, సంఘటనలను చమత్కార పద్యాల రూపంలో వ్యక్తపరుస్తారని ఆయన అన్నారు. తెలుగు సంస్కృత భాషలలోని ఈ సాహితీ సౌరభాలు మనసుకు ఆనందం కలిగిస్తాయని ఆయన తెలియజేశారు. సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బాల సాహితీవేత్త, కేంద్ర సాహిత్య అకాడెమి అవార్డ్ గ్రహీత డాక్టర్ గంగిశెట్టి శివకుమార్ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల వలన తెలుగు భాష అందరికీ ఇంకా చేరువ అవుతుందని అన్నారు. మరో ముఖ్య అతిథి, ప్రపంచ తెలుగు సమాఖ్య రీజినల్ కో ఆర్డినేటర్ నలుబోలు బలరామయ్య నాయుడు మాట్లాడుతూ తీయనైన తెలుగు భాష చాలా గొప్పదని అన్నారు. తరువాత కృష్ణ కిషోర్ ను అతిథులు, నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. చేతన కార్యదర్శి వై. శేషగిరీశం, కార్యవర్గ సభ్యుడు, వి.ఆర్. కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ డా. ఎం.సుబ్రహ్మణ్యంల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం తరువాత అతిథులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సాహితీవేత్తలు ఎస్.శ్రీనివాసులు, బొగ్గరపు రాధాకృష్ణ, బాల భవన్ డైరెక్టర్ సుభద్రాదేవి, వి.ఆర్.కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. మస్తానమ్మ, చేతన కార్యవర్గ సభ్యులు గట్టుపల్లి ఆదిశేషు, కెపిఎన్, కళాంజలి అనంత్, సాహిత్యాభిమానులు జి.ఎస్. మురళీకృష్ణ, కె. మూర్తి, చంద్రశేఖర్, డి.మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నేర నియంత్రణ తగ్గించేందుకే కార్డెన్ సెర్చ్

కోవూరు, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : జిల్లా ఎస్పీ డాక్టర్ అజిత వేజెండ్ల ఆదేశాల మేరకు రూరల్ డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాసరావు సూచనలతో కోవూరు సీఐ సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం కోవూరు పంచాయతీ పరిధిలోని గుమ్మలదిబ్బ బీసీ కాలనీలో కార్డెన్ సెర్చ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కోవూరు సీఐ సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నేర నియం త్రణ లో భాగంగా ఈ కార్డెన్ సెర్చ్ కార్యక్ర మాన్ని నిర్వహించడం జరిగిందన్నా రు. ప్రతి ఇంటిని క్షుణ్ణంగా పరిశీలించి సరైన పత్రాలు లేని 23 మోటార్ సైకిళ్లు, ఒక ఆటోను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. గ్రామాల్లో ఎవరైనా కొత్త వ్యక్తులు తిరుగాడుతుంటే అటువంటి సమాచారాన్ని వెంటనే పోలీస్‌స్టేషన్‌కు చేరవేయాలన్నారు. ఎక్కడైనా అసాంఘిక కార్యక్రమాలు జరుగుతుంటే వెంటనే 112 కు గానీ, పోలీస్‌స్టేషన్‌కు గానీ సమాచారం ఇస్తే వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం ఈ వేసవి కాలంలో వేరే ఊరికి వెళ్లే సమయంలో సంబంధిత గృహ యజమానులు పోలీస్ శాఖకు సమాచారం ఇచ్చి ఎల్‌హెచ్‌ఎంఎస్ సిస్టమ్‌ను ఉపయోగించు కోవాలన్నారు. దీని వలన ఆ ఇల్లు పోలీస్ శాఖ పర్యవేక్షణలో ఉంటుందన్నారు. అదేవిధంగా తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. సరైన లైసెన్సులు లేకుండా బిడ్డలకు వాహనాలు ఇవ్వ రాదన్నారు. దీంతో పాటు సెల్‌ఫోన్ విషయంలో కూడా తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రస్తుతం ఈ వేసవి కాలంలో పిల్లలు ఈతకు వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో ముత్తుకూరు సీఐ రమేష్ బాబు, కోవూరు ఎస్సై ముత్యాలరావు, ముత్తుకూరు ఎస్సై కొండారెడ్డి, కొడవ లూరు ఎస్సై కోటిరెడ్డి, విడవలూరు ఎస్సై నరేష్, ఇందుకూరుపేట ఎస్సై నాగార్జునరెడ్డి, పొదలకూరు ఎస్సై అనిఫ్, రూరల్ ఎస్సై సుభాషిణి, బుచ్చి ఎస్సై సంతోష్‌రెడ్డి, పోలీసులు ఉన్నారు.

రవీంద్రభారతిలో కిడ్స్ కాన్వగేషన్ వేడుకలు

నెల్లూరు కలెక్టరేట్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త నెల్లూరు పట్టణం నవాబుపేట రవీంధభారతి స్కూల్ యొక్క ప్రి ప్రైమరీ కిడ్స్ కాన్వగేషన్ వేడుకలను శుక్రవారం మైపాడు గేటు దగ్గర ఉన్న నాయుడు కళ్యాణ మండ పంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిధిగా సూపరెంటెండెంట్ ఎ.సి. సుబ్బు రెడ్డి గవర్నమెంట్ మెడికల్ కాలేజ్‌లో బాధ్యతలు వహిస్తున్న కె. మాధవి పాల్గొని జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభించారు. స్కూల్ ప్రిన్సిపాల్ వి. నిరూపమ అధ్యక్షతన ముందుగా యు.కె.జి పిల్లలకు కాన్విగేషన్ సర్టిఫికేట్స్, మెడల్స్ అతిథి చేతుల మీ దుగా సత్కరించడం జరిగింది. అతిథి మాట్లాడుతూ నేడు డిజిటల్ యుగంలో పిల్లలు సాంకేతికతను తెలు సుకునేలు తల్లిదండ్రులు ప్రోత్సహించన్నారు. మారుతున్న టెక్నాలజీని చదువులతో అన్వయించి చదు వుకుంటే మీ చదువులు మరింత ముందుకు సాగుతాయని అన్నారు. తరువాత జొనల్ ఇంచార్జి శ్రీవారి మా ట్లాడుతూ ఏదో ఒక రంగంలోనే కాకుండా నేడున్న పరిస్థితులకు అనుగుణంగా అన్ని రంగాలలో ప్రావీణ్యం పొందులని ఉపదే శించారు. అనంతరం విధ్యార్థి విధ్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శిస్తూ అందరిని అబ్బురపరిచారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా జొనల్ ఇన్చార్జ్ శ్రీహరి, శ్రీనివాసులు రెడ్డి ప్రిన్సిపాల్ నిరూపమ, అకడమిక్ ఇన్‌చార్జ్ రేష్మ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, బోధనేతర సిబ్బంది పాల్గొని కార్యక్రమలను జయప్రదంగా నిర్వహించడం జరిగింది.

డ్వామా పీడీ గంగాభవాని బదిలీ

- నూతన పీడీగా శ్రీనివాస ప్రసాద్

నెల్లూరు కలెక్టరేట్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా) ప్రాజెక్టు డైరెక్టర్ గంగాభవాని బదిలీ అయ్యారు. శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా 11 మంది డివిజనల్ డెవలప్మెంట్ అధికారుల బదిలీలు జరిగాయి. ఇందులో భాగంగా డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా పని చేస్తున్న గంగాభవాని తిరుపతి డివిజనల్ డెవలప్మెంట్ అధికారిగా నియమితులయ్యారు. తిరుపతి జిల్లా డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న సిఎస్.శ్రీనివాస ప్రసాద్‌ను నెల్లూరు జిల్లా డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్‌గా నియమించారు.

– సమర్థవంతంగా విధులు నిర్వహణ జిల్లాలో ఒకటిన్నర సంవత్సరం పాటు డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్‌గా పనిచేసిన గంగాభవాని సమర్థవంతమైన అధికారిగా పేరు తెచ్చుకున్నారు. జిల్లాలో ఉపాధి హామీ పథకం పనుల వేగం పెంచడంతోపాటు పథకం అమలులో అవకతవకలకు చెక్ పెట్టారు. గతంలో కలువాయి మండలం చిన్న గోపవరంలో జరిగిన అవకతవతలకు సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా మొదటిసారిగా బాధ్యులపై క్రిమినల్ కేసులను నమోదు చేశారు. అదేవిధంగా సోషల్ ఆడిట్ ప్రక్రియలు పక్కాగా నిర్వహించి నిధుల దుర్వినియోగానికి సంబంధించి భారీ స్థాయిలో నిధులను రికవరీ చేశారు.

కలెక్టరేట్లో ఏసీబీ అధికారులు

నెల్లూరు కలెక్టరేట్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త నెల్లూరు కలెక్టరేట్లో ఏసీబీ అధికారులు ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ నేతృత్వంలో పలు సామగ్రిలను పరిశీలించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని ఎన్ఐసి పక్కన గల రూమ్‌లోని పలు వస్తువులను పరిశీలించారు. 2019కి పూర్వం జిల్లా పౌర సరఫరాల సంస్థ ఎండి రోజూమాండ్ ధాన్యం కొనుగోలు అవుకు తవ కలపై ఏసీబీ కేసు నమోదు చేసింది ఇందుకు సంబంధించి ఆ సమయంలో పలు గృహపకరణాలు జప్తు చేసి కలెక్టరేట్లో నిల్వ ఉంచారు. వాటి వివరాలు సేకరించినందుకు విజయకుమార్, ఇతర అధికారులు కలెక్టరేట్లో పరిశీలన చేపట్టారు.

మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్‌రెడ్డి తోనే మా రాజకీయ ప్రయాణం

కావలి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : కావలి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డితోనే మా రాజకీయ ప్రయాణమని ఎటువంటి వదంతులు నమ్మవద్దని బోగోలు మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు మేకల సుజాత, వైసిపి జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాసులు దంపతులు తెలిపారు. స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మేకల సుజాత, శ్రీనివాసులు దంపతులు మాట్లాడారు. తాము 2014 నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతూ, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డితోనే రాజీకయ ప్రయాణం సాగిస్తున్నామని తెలిపారు. ఆయన మమ్మల్లి రాజకీయ నాయకులుగా కాకుండా సొంత అన్నదమ్ములా కుటుంబసబ్యులు వలే ఆప్యాయతలు చూపుతున్నారని తెలిపారు. ఆయన రెండు సార్లు ఎంపిపిగా, రెండుసార్లు మండల యువత అధ్యక్షులుగా, ప్రస్తుతం జిల్లా అధికార ప్రతినిధిగా అవకాశం కల్పించడం జరిగిందన్నారు. అటువంటి వారిని వైఎస్ఆర్ సిపిని వదలి వేరొక చోటికి వెలుతున్నట్లు వస్తున్న దుష్ప్రచారాలను నమ్మవద్దని తెలిపారు. ఇటీవల మా మీద వచ్చిన దుష్ప్రచార కథనం అసత్యమని, అవాస్తవమని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఇప్పటికీ ఎప్పటికీ తమ రాజకీయ ప్రయాణం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీతోనేనని మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిని మరల ఎమ్మెల్యేగా చేసుకొని తీరుతామని తెలిపారు. ఈకార్యక్రమంలో బోగోలు మండల యువత అధ్యక్షులు బి.రమేష్‌రెడ్డి, సీనియర్ నాయకులు టి.రమణయ్య నాయుడు, రాష్ట్ర తెలుగు రైతు నాయకులు సురేంద్రరెడ్డి, మాజీ వైస్ ప్రెసిడెంట్ జనార్ధన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సుంకే మాల్యాద్రి, నాయకులు రవీంద్రారెడ్డిలు పాల్గొన్నారు.

కార్మికులలకు బకాయిలు ఎందుకు చెల్లించరు?

- వయోనా కంపెనీపై మండిపాటు
- కాసులు కొట్టు.. జాబులు పట్టు
- టీడీపీ నేతలపై ఘాటు ఆరోపణలు

కొడవలూరు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త : మండలంలోని రేగడిచెలిక పంచాయతీ పరిధిలో ఉన్న వయోనా కంపెనీపై కార్మికుల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమ వుతోంది. నెలల తరబడి బకాయిలు చెల్లించకపోవడం ప్రధాన సమస్యగా మారింది. "పని చేయించు కుంటారు.. కానీ జీతాలు మాత్రం ఎందుకు ఇవ్వరు?" అంటూ కార్మికులు ప్రశ్నిస్తున్నారు. జనవరి నెల జీతాలు, ఆరేళ్లుగా పనిచేస్తున్న 133 మంది కార్మికులకు రావాల్సిన టీఏ, డీఏలతో కూడిన బకాయిలు ఇంకా చెల్లించకపోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. మూడు నెలలు గడిచినా ఒక్క రూపాయి కూడా అందకపోవడంతో కార్మికులు ఫ్యాక్టరీ ఎదుట ఆందోళనకుదిగారు. పరిస్థితి విషమించ డంతో యాజమాన్యం రంగంలోకిదిగి, వారం రోజుల్లో బకాయిలు చెల్లిస్తామని హామీ ఇవ్వడంతో కార్మికులు తాత్కాలికంగా ఆందోళన విరమించారు. ఇక వేతనాల విషయంలో కూడా తీవ్ర అసమానతలు ఉన్నాయని కార్మికులు చెబుతున్నారు. బయట రాష్ట్రాల డ్రైవర్లకు నెలకు రూ.30,000 జీతం ఇస్తుండగా, స్థానికంగా పనిచేసే ఇద్దరు కార్మికులకు కలిపి అదే మొత్తాన్ని ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో వెట్టి చాకిరి చేసే వాళ్లకు ఇచ్చినంతైనా గౌరవం, పారితోషికం ఉండేదని, ఇప్పుడు అదే పనికి రూ.13,500 వరకు ఇచ్చే జీతాన్ని రూ.10,500కు తగ్గించారని కార్మికులు మండిపడుతున్నారు. "పని అదే.. జీతం తగ్గింపు.. ఇది న్యాయమా?" అంటూ ప్రశ్నిస్తున్నారు. ఇంత జరుగుతుండగానే ఉద్యోగాల కేటాయింపులో అవినీతి జరుగుతోందన్న ఆరోపణలు మరింత చర్చనీయాంశంగా మారాయి. కాసులు కొట్టు.. జాబులు పట్టు" అన్నట్టుగా, క్షేత్రస్థాయి కార్మికుడి నుండి సూపర్వైజర్ వరకు ఉద్యోగం పొందాలంటే టీడీపీ నేతలకు సుమారు రూ.2 లక్షలు చెల్లించాల్సి వస్తోందని స్థానికులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. అంత డబ్బు ఇచ్చినా ఉద్యోగ భద్రత లేకుండా, కొత్త కంపెనీలు వస్తే ఉద్యోగాలను మళ్లీ ఇతరులకు అమ్మేస్తూతెలుగు తమ్ముళ్లలాభాలు పొందు తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అయితే, ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులు స్పం దించకపోవడంపై ప్రజలు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు ఎందుకు మౌనం పాటిస్తున్నారు?"అని ప్రశ్నిస్తున్నారు. డబ్బులు తీసుకునే విషయంలో మాత్రం తెలుగుతమ్ముళ్లుచూపుతున్న శ్రద్ధ, కార్మికుల జీతాల విషయంలో ఎందుకుకనిపించడం లేదన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కార్మికుల కష్టార్జిత వేతనాల తోకూడా చెలగాటమాడుతున్నారనిమండిపడుతూ, బాధితులు తక్షణం న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

తీర్మానం బుక్‌లో మాజీ సర్పంచ్ సంతకం

- అధికారి అవాక్కైన వైనం..!



వింజమూరు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త : వింజమూరు పంచాయతీ సర్పంచ్‌ల పదవీ కాలం పూర్తవడంతో ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో పంచాయతీ పనులు నిమిత్తం శుక్రవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో 2026-27 పలు పనులకు సంబంధించి సీల్డ్ టెండర్లను ఆహ్వానించిన తరుణంలో పారిశుధ్య కార్మికులు తమ వేతనాలు పెంచాలని ఇన్‌ఛార్జి కార్యదర్శి, డిప్యూటీ ఎంపీడీవో రామారావును డిమాండ్ చేశారు. దాంతో రామారావు కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ పంచాయతీ ఆదాయం ఖర్చులు అన్నింటిని పరిగణలోకి తీసుకుని వేతనానలు పెంచాల్సి వస్తే సమావేశంలో చర్చించి పెంచాలే తప్ప ఎలా పడితే అలా పెంచకూడదని కార్మికులతో చెబుతున్న సమయంలో అయితే సర్పంచ్ తమకు 15000 వేతనం ఇస్తానని చెప్పి తీర్మానం బుక్కులో రాశారని, ఆ మేరకు వేతనాలు చెల్లించాలని కార్మికులు పట్టుబట్టారు. దాంతో తీర్మానం బుక్కులో సర్పంచ్ ఏమి రాయలేదని కావాలంటే మీరే చూడండి అంటూ కార్మికులు మీడియా సమక్షంలో తీర్మానం బుక్కును చూడడంతో అందులో సర్పంచ్ రాసింది చూసి కార్యదర్శి అవాక్కయ్యారు. అందులో పారిశుధ్య కార్మికులకు రూ.15000 వేతనం అందించాలని సర్పంచ్ స్పష్టంగా రాసి సంతకం చేసి ఉండడం గమనార్హం. దాంతో ఖంగుతున్న కార్యదర్శి ఈ సంతకం దొంగతనంగా పెట్టింది ఇది ఎలా చెల్లుబాటు అవుతుందని కార్యదర్శి కార్మికులతో అనడంతో ఒక్క సారిగా కార్మికులందరూ సర్పంచ్ నివాసానికి వెళ్లి తమ వేతనాలు పెంచుతున్నట్టు దొంగ సంతకాలు పెట్టావని కార్యదర్శి అంటున్నారని కార్మికులు సర్పంచ్‌కి చెప్పడంతో సర్పంచ్ కార్యదర్శికి ఫోన్ చేసి కార్మికులు జీతాలు పెంపు కోసం తీర్మానం బుక్కులో నేను చేసిన సంతకం దొంగది ఎలా అవుతుంది అంటూ ప్రశ్నిస్తూ కార్యాలయానికి వచ్చారు. సర్పంచ్‌పై కార్యదర్శి సమావేశంలో చర్చించకుండా ఇష్టం వచ్చినట్టు తీర్మానం బుక్కులో ఎలా రాస్తావ్ అంటూ ప్రశ్నించారు. సమావేశంలో చర్చించిన అంశాన్ని తాను రాశానని సర్పంచ్ స్పష్టం చేశారు. కార్యదర్శి మండిపడుతూ సమావేశంలో చర్చించకుండా అధికారులకు తెలియకుండా తీర్మానం బుక్కులో ఇష్టానుసారంగా ఎలా రాస్తారని ప్రశ్నించారు. పదవి కాలం ముగుస్తుందని ఉద్దేశంతో పంచాయతీ ఆదాయ వ్యయాలను పరిగణలోకి తీసుకోకుండా ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం తగదని ఇది అధికారులకు, కార్మికులకు మధ్య గొడవ పెట్టే ప్రయత్నాన్ని ఆయన ఆరోపించారు. సర్పంచ్ ఉద్దేశపూర్వకంగా ఇటీవల జరిగిన పనులు నిమిత్తం తీర్మానం బుక్కును సర్పంచ్ ఇంటికి పంపిస్తే అందులో తనకు తెలియకుండా వేతనాలు పెంచుతున్నట్లు రాసి సంతకం పెట్టడం కేవలం ఉద్దేశపూర్వకంతోనే కార్మికులకు తనపై దురుద్దేశం కలిగేలా చేయటమే తప్ప మరొకటి లేదని కార్యదర్శి వాపోయారు. దాంతో సర్పంచ్ కార్యదర్శిపై మాటల దాడికి దిగింది. గత నెల 13వ తేదీన పంచాయతీ సమావేశం ఉన్నప్పటికి ఉద్దేశపూర్వకంగా కార్యదర్శి రాలేదని దాంతో వార్డు మెంబర్లు మధ్యాహ్నం వరకు వారితో కలిసి వేచి చూసి సమావేశాన్ని వాయిదా వేయడం జరిగిందన్నారు. అనంతరం ఈనెల 30వ తేదీన పంచాయతీ సమావేశం జరిగిందని, ఆ సమావేశానికి ముందుగా సమావేశంలో చర్చించాల్సిన అంశాలను అజెండాలో తనకు తెలియకుండానే పెట్టడంతో తను ఆనాడే గుమస్తాను అడగడం జరిగిందని, దాంతో గుమస్తా కార్యదర్శి చెప్పిన అజెండా పెట్టమని ఆదేశించారని చెప్పడంతో ఆ సమావేశంలో వారు మెంబర్లతో చర్చించి పంచాయతీలో వచ్చే ఆదాయాన్నిదృష్టిలో ఉంచుకుని కార్మికులకు రూ.15వేలు వేతనం అందించేందుకు ఆమోదించడం జరిగిందన్నారు. తాను 15 రోజుల క్రితం తీర్మానం బుక్కులో సంతకాలు చేసి పంపిస్తే ఇప్పటి వరకు ఎందుకు చూసుకోలేదంటూ సర్పంచ్ ఎదురు దాడికి దిగారు.

ఈ క్రమంలో ఇద్దరు మధ్య మా ట పెరిగి వాగ్వాదం తారాస్థాయికి చేరుకుంది. ఆదాయం లేనిది వేతనాలు ఎలా పెంచుతారని అధికారులు. ఇచ్చిన మాట ప్రకారం వేతనాలు ఇవ్వాల్సిందే అని కార్మికులు పట్టుబడటంతో పంచాయతీలో ఉద్రిక్త వాతావరణంనెలకొంది. ఈ వివాదం మున్ముందు ఎటు దారి తీస్తుందోనని పలువురు చర్చించుకుంటున్నారు.